| **THU గురు**<br>రాహు మ. 1.30-3.0<br>యమ ఉ. 6.00-7.30<br>దు. ప. 12.29, సా 5.21 | **3** ౧౧<br>● అమావాస్య ఉ 8-36<br>ఆర్ద్ర మ 1-14<br>వ రా 12-33 మొ 2-04 కు | **10** ౧౮<br>అష్టమి రా 12-50<br>హస్త ప 11-09<br>వ రా 7-39 మొ 9-21 కు | **17** ౨౫<br>చతుర్దశి ప 11-08<br>పూర్వాషాఢ రా 2-55<br>వ ప 11-09 మొ 12-54 కు | శక శ్రావ **24** ౧<br>షష్ఠి ప 11-56<br>ఉత్తరాభాద్ర ఉ 7-17<br>వ సా 6-53 మొ 8-26 కు | **31** ౮<br>చతుర్దశి సా 6-07<br>పునర్వసు రా 8-03<br>వ ఉ 8-46 మొ 10-17 కు |
| **FRI శుక్ర**<br>రాహు మ. 10.30-12.0<br>యమ మ. 3.00-4.30<br>దు. ఉ. 8.21, మ 12.55 | **4** ౧౨<br>ఆషాఢ శుక్ల పాడ్యమి ఉ 6-23 ఉపరి విదియ రా 3-33 పునర్వసు ప 11-51<br>వ రా 7-29 మొ 9-01 కు | **11** ౧౯<br>నవమి రా 1-54<br>చిత్ర ప 12-39<br>వ సా 6-42 మొ 8-25 కు | **18** ౨౬<br>◯ పూర్ణిమ ప 12-38<br>ఉత్తరాషాఢ తె 4-49<br>వ ప 11-33 మొ 1-16 కు | **25** ౨<br>సప్తమి ప 10-16 రేవతి ఉ 6-29 ఉపరి అశ్వని తె 4-31<br>వ రా 12-42 మొ 2-13 కు | |
| **SAT శని**<br>రాహు ప. 9.00-10.30<br>యమ మ. 1.30-3.00<br>దు. ఉ. 6.25, ఉ 7-13 | **5** ౧౩<br>తదియ రా 2-42<br>పుష్యమి ప 10-45<br>వ రా 11-08 మొ 12-41 కు | **12** ౨౦<br>దశమి రా 3-28<br>స్వాతి మ 2-37<br>వ రా 8-45 మొ 10-30 కు | **19** ౨౭<br>కృష్ణ పాడ్యమి మ 1-47<br>శ్రవణం పూర్తి<br>వ ప 9-03 మొ 10-44 కు | **26** ౩<br>అష్టమి ఉ 8-17<br>భరణి రా 3-55<br>వ మ 1-53 మొ 3-27 కు | |

9 హజరత్ ఆలీఫ్ బర్త్‌డే
12 శుక్రమూఢమిత్యాగం
13 శయనైకాదశి, తొలిఏకాదశి
16 కర్కాటకసంక్రాంతి రా 8-06 దక్షిణాయణ పుణ్యకాలం
18 గురుపూర్ణిమ, వ్యాసపూర్ణిమ చాతుర్మాస్య వ్రతారంభం
20 పుష్యమీకార్తె ఉ 8-24 చాతుర్మాస్యద్వితీయ
27 సికింద్రాబాద్ మహంకాళి జాతర
30 మాసశివరాత్రి
31 షాబిమిరజ్


Designed & Printed by 98490 30308

దర్శించండి ఓంసాయి శ్రీసాయి తరించండి



# శ్రీ సాయి సన్నిధి

శ్రీషిర్డి సాయి బాబా దేవాలయం





శ్రీషిర్డి సాయిసేవాసమితి (ట్రస్టు)

నాగార్జునసాగర్ రోడ్, చింతపల్లి (మం), నల్గొండ (జిల్లా)-508250. ఫోన్: 08691-233444, సెల్-9866 322748

UVSPRO-INDIA

కాకపోవచ్చు. తాను ఆశించినంత చదువుకున్నంత సంపన్నుడు కాకపోవచ్చు, కానీ, తన జీవితం అతనితో ముడి పడిపోయింది. అందుకే పెళ్ళిళ్ళు స్వర్గంలోనే నిర్ణయమవుతాయని సామెత. నిజానికి ఈ సూత్రం మన దేశానికి, మన పెళ్ళిళ్లకే కాదు. ప్రపంచంలో ఎక్కడైనా వర్తిస్తుంది. అందుకు ఎంతో ఓపిక ఉండాలి. ఎన్నో అవమానాలు దిగమింగాలి. ఇంకోవైపు అసంతృప్తి చిహ్నాలు కనిపించకూడదు. చిరునవ్వు చెరగకూడదు. ఇది ఎప్పుడు సాధ్యమవుతుంది ? వీటన్నింటికీ అతీతంగా భర్తను ప్రేమించి, ఆరాధించినప్పుడే. భర్త పట్ల భార్యకీ, భార్య పట్ల భర్తకీ ఉన్న ప్రేమ మాత్రమే వీటిని జయించగలుగుతుంది. అందుకు ఆదర్శం గౌరీదేవి. అటువంటి గౌరీదేవిని గుర్తు చేసుకుంటే కాపురాల్లో కలతలు రావు. సంసారం స్వర్గతుల్యం అవుతుంది.

### నవగ్రహాల దగ్గరికీ వెళ్ళేముందు శివుడి దగ్గరికి ఎందుకు వెళ్ళకూడదు?

ప్రధానము అప్రధానము అని రెండున్నాయి. లోకంలో అదేతీరుగా అతి ముఖ్యమూ అముఖ్యమూ అని కూడా ఉన్నాయి. దేవాలయంలో ఏ దేవుడు ప్రధానమో, ఏ దైవం క్షేత్రస్వామిగా ఉన్నాడో (ఎవరి పేరిటఆలయం ఉందో) ఆ దైవాన్ని ముందుగా దర్శించాలి.ఆ తర్వాత ఉపదైవాలు అంటే ఆ దైవాన్ని ఆధారంగా చేసుకుని ఉన్న దేవతలెవరో వారిని దర్శించాలి. శివాలయంలో అయితే నవగ్రహాలని దర్శించి, కాళ్ళు కడుక్కుని ఆ తరువాత శివ దర్శనానికి వెళ్ళాలి. ఎందుకని ? ఈ రెండు భిన్న భిన్న మండపాల్లో ఉండి వేర్వేరు ఆలయాలుగా గుర్తించానని చెప్పడానికి, నవగ్రహాల ప్రదక్షిణం పిమ్మట అదే దర్శనంలో శంకరుని చూడరాదనే విషయం నాకు తెలుసని చెప్పడానికీను, శివాలయానికీ ఖగోళానికి ఎంతో సంబంధం ఉందనే విషయాన్ని మరవకూడదు. శివుడు సూర్యుడూ, నవగ్రహాలు ఆయన చుట్టూ తిరిగేవీను. ఇక రామాలయమైతే ముందుగా రామచంద్రుణ్ని దర్శించి వేరుగా ఆంజనేయుడుంటే ఆయన్ని దర్శించాలి. అదే, రాముడు పరివారసమేతుడయి గర్భాలయంలో ఉంటే ఈ ప్రశ్నేలేదు. విష్ణు ఆలయం అయితే శ్రీ హరి దర్శనం అయిన తర్వాత పన్నిద్దరాళ్వార్లు... ఇలా వారి దర్శనాన్ని చెయ్యాలి. ఇక నవగ్రహాల ఆరాధనని మంత్రపూర్వకంగా చెయ్యదలిచినప్పుడు మాత్రం. ఈ నవగ్రహాలకీ అధిదేవుడెవరో ఆ శంఖరుణ్ణి, నవగ్రహాల పూజ అయ్యాక సూర్యస్వరూపునిగా భావిస్తూనే దర్శించాలి. శివునికి ఐదుతలలుండడం ప్రసిద్దమైన అంశం. ఆ ఐదూ పంచభూతాలుగా భావించాలి. (ఆకాశ ద్వాయుః......) నవగ్రహాల్లో ఏ గ్రహానికి గ్రహజపం చేసినా సూర్యారాధనం తప్పనిసరి. అంటే సూర్యజపం (రవిజపం) చేసి తీరాల్సిందే. ఆ రవి ఈ ఆలయంలో శంకరుడు కాబట్టి నవ గ్రహజపాంతంలో శివదర్శనం చెయ్యాలన్నమాట. బ్రహ్మకి ఒకప్పుడు ఐదు తలలుండేవనీ ఒక తలని శివుడు ఖండించాడనీ పురాణం చెపుతుంది. ఆ ఒకటీ ఆకాశం, ఆ ఆకాశం తన అధీనంలో ఉందని శంకరుడు చెప్పడం దీనిలోని సంకేతం.

### ప్రదక్షిణచేస్తూ గుడివెనుక భాగాన్ని కళ్ళకద్దుకుంటారెందుకు?

దేవాలయాల్లో మూలవిరాట్టుండే మండపం గొప్పది. ఆ మండపంలో కూడా గర్భాలయం ప్రశస్తమూ పవిత్రమూ. గర్భాలయంలో మూలవిరాట్టుని నాలుగు గోడల మధ్య అన్ని గోడలకి సమానమైన దూరం ఉండేలా ప్రతిష్టిస్తారు. నిత్యం మంత్రాలని పఠిస్తూ పూజాది కార్యక్రమాలని ఆ స్వామికి చేస్తున్న కారణంగా ఆ భగవంతుని పాదపీఠం కింద ఉండే యంత్రంలోనికి ఈ మంత్రశక్తి ప్రవేశించి ఆ విగ్రహానికి ఓ ఆకర్షణఏర్పడుతుంది. ఈ కారణంగానే వేలు లక్షలు వెచ్చించి నిద్రాహారాలకి లెక్కించక జనమంతా భగవంతుణ్ణి చూడ్డానికొచ్చేది. అలాంటిమంత్ర శక్తి కారణంగా భగవంతుని విగ్రహం, తననించి కొన్ని తపః కిరణాలని అలా నాలుగుదిక్కులా వెదజల్లుతూ ఉంటుంది. ఆ శక్తిని గ్రహించడానికే మనం ప్రదక్షిణలుచేస్తాం. ఈ మంత్రశక్తిని గ్రహించగల నాలుగ్గోడలలోనూ, స్వామికి మరింత చేరువగా ఉండేది మనకి ఆ వెనుకగోడే. అందుకే ఆ గోడమీద ఒక శిల్పాన్ని చెక్కుతారు. ఎందుకంటే భక్తుడు ఆగినప్పుడు తపశ్శక్తి ప్రవేశిస్తుందని. మనమీదేకాదు పక్షుల క్కూడా ఉత్తమ జన్మరావాలనే ఉద్ధేశ్యంతో అక్కడ పక్షుల తిండి కోసం బలిపీఠాన్ని ఏర్పాటు చేస్తారు. 'అన్నం' పెట్టడానికి పక్షులకు ఆహారం పెట్టడం మన సంప్రదాయం.

### సత్యనారాయణవ్రతంలో నవగ్రహారాధన ఇత్యాదులు చేస్తాం కదా, ప్రతినెలా పౌర్ణమికి చేసే సత్యనారాయణవ్రతంలో కూడా చేయాలా ?

అసలు వ్రతం మంటే స్వయంగా స్వీకరించిన ఒక నియమం. కనుక ఆ నియమాన్ని అక్షరశః పాటించవలసిందే. పూజా కూడా నియమంగా చేయడానికి నిర్ణయించుకుంటే అది కూడా వ్రతమే అవుతుంది. అలాగే కర్మలలో కూడా నిత్య, నైమిత్తికాలన్న భేదం ఉంది. నిత్యకర్మ అంటే, దానిని ఆచరించకపోతే విప్రతి పత్తి కలిగే కర్మ, ఉదాహరణకు శ్రాద్ధం నిత్యకర్మ, సంధ్యావందనం నిత్యకర్మ, నైమిత్తికకర్మ అంటే ఏదో ఒక నిమిత్తంతో చేసే కర్మ. అంటే ఆ నిమిత్తం లేనప్పుడు ఈ కర్మకు కూడా ప్రసక్తి లేదు. రెండూ లేకపోతే వప్రతిపత్తి కూడా ఉండదు. మీరెప్పుడు వ్రత మాచరించినా విధిప్రకారం చేయవలసిందే ! మంటపారాధన ఇత్యాదులు వ్రతంలోభాగాలే.

### స్త్రీలకు వేదార్హత లేదా ? పూజ, మంత్ర పుష్పం చెప్పుకునే అధికారం స్త్రీకి లేదా ?

వేదాధ్యయనానికి కొన్ని నియమ నిబంధనలున్నాయి. వాటిని ఆచరించే అవకాశం గృహిణులకు అంతగా ఉండదు. కనుక ఆ నియమం పెట్టి ఉంటారు. అయితే పూర్వం బ్రహ్మవాదినులని ఉండేవారు. వారు గురువు దగ్గర వేదాధ్యయనం చేస్తూ, బ్రహ్మచారుల వలె మధుకర మెత్తుకుంటూ గడిపేవారు. బ్రహ్మచర్యం పాటించేవారు. వేదాధ్యయనానికి ఉపనయన సంస్కారం మొదటి మెట్టు, నేడు స్త్రీలకు వివాహంలోనే గౌరీ తపస్సు, నడుముకు ధర్మాతాడు కట్టడం (మేంజీ బంధము) ఆ సంస్కారానికి సంబంధించినవే, యజ్ఞోపవీతధారణకూడా ఉండేది. అది మంగళ సూత్రంగా మారింది. పైన చెప్పిన బ్రహ్మచర్యాదులను ఆచరించగలిగితే, బ్రహ్మవాదినులుగా ఉండగిలిగితే స్త్రీలు కూడా వేదాధ్యయనానికి అర్హులేననుటలో సందేహం లేదు. అయితే 'కలౌనామ స్మరణాన్ముక్తిః" అన్నారు కనుక భగన్నామాన్ని స్మరిస్తూ ముక్తినందవచ్చు గదా

### కొన్ని దేవాలయాలలో వేప, రావి ఒకే చోట నాటి వాటికి ప్రధక్షిణాలు చేస్తారిఏ కదా ! దాని వలన గ్రహదోషాలు నివారింపబడతాయా?

చెట్టులో, పుట్టలో,చీమలో, ఏనుగులో సర్వత్రా దైవాన్ని చూసే చూపు మనది. అందుకే దేనికీ నష్టం కలిగించడానికి మనం అంగీకరించం. మనం వదిలే బొగ్గుపులుసు గాలిని చెట్లు గ్రహించి మనకు ప్రాణవాయువు నందిస్తాయి. వాతావరణంలోని వివిధ కాలుష్యాలను పోగొట్టగల శక్తి వాటికున్నదన్నది నిర్వివాద విషయం. ఆ శక్తి రావి, వేపచెట్లలో అధికంగా ఉంటుంది. అసలు ఈ ప్రకృతిలోని సమస్తం ఒకదానిపై ఒకటి ఆధారపడి బతుకుతున్నవే. అట్లే మనుషులు కూడా జడచేత నేలమీద ఆధారపడి జీవనయాత్రను సాగించవలసిందే. గ్రహాలు, గోళాలు పరస్పరం ఆకర్షించుకుంటూ నిలబడి ఉన్నవే కదా ! ఒకదాని ప్రభావం. ఇంకొక దానిమీద ఉంటుందనడంలో అనుమానం లేదు కదా ! అదేవిధంగా, చెట్ల ప్రభావం మానవుల మీద కూడ ఉండడం తప్పదు. అది చెడు ప్రభావమైతే, దానిని పోగొట్టుకోగల మంచి ప్రభావం మరొక దానివల్ల మనపై పడుతుంది. అది జాగ్రత్తగా గమనించిన మీదటనే చెట్లకు ప్రదక్షిణం చేయడం. గ్రహశాంతులు చేయడం మొదలైన ప్రక్రియలను రూపొందించారు. ఇవి కేవలం గుడ్డి నమ్మకంతో ఆచరించే ప్రక్రియలు కావు వీటి వెనుక వైజ్ఞానికమైన విశేషాలున్నాయి. వాటిని తరచి చూడగలగాలి.

### భగవంతునికి రూపవే లేదు కదా ! అటువంటివానికి ఇన్ని రూపాలేమిటి ? ఈ రూపాల అంతరార్థమేమిటి ?

భదవత్తత్వం మనసున కందనిది. మాటల్లో తెలపలేనిది. అందుకే ఆ తత్త్వాన్ని నిర్గుణ, నిరాకారాత్తత్వంగా భావించడం పరిపాటి.అయితే, ఆ నిర్గుణ, నిరాకార తత్త్వాన్ని సగుణ, సాకారతత్త్వంగా కూడా భావించి ఆరాధిస్తాం. ఆరాధించడానికి, ఆ విధంగా భావించవలసిందే మరో విశేషం, మన రుచిని బట్టి, అవశ్యకతను బట్టి ఆ నిరాకారతత్త్వానికి, వివిధ ఆకారాలు కల్పించుకోవడం కూడా జరుగుతుంది.

1. ఈ శరీరాన్నిచ్చిన తల్లి దండ్రులను జీవించి ఉన్నప్పుడు వాక్యపాలన ద్వారా, సేవద్వారా సంతృప్తుల్ని చేయాలి. మరణాంతరం తర్పణాదులు, పితృకర్మలు ఆచరించాలి.
2. 'దేవయజ్ఞం' ప్రకృతి శక్తుల స్వరూపాలైన దేవతలని పూజలద్వారా, స్మరణల ద్వారా, వ్రతాల ద్వారా తృప్తిపరుచడమే దేవయజ్ఞం, నిత్య నైమిత్తిక కర్మలు, వివిధ పర్వదినాలు, వ్రతాలు, అర్చనలు 'దేవయజ్ఞం'లో భాగాలే.
3. జీవిత విధానం ఎలా ఉండాలనేది బోధించేవే ధర్మ మార్గాలు. నైతిక బలాన్ని ధర్మమార్గాన్ని మనకు ప్రబోధించినది ఋషులే.వారు చెప్పిన వేదపురాణరామాయణభారత భాగవత భగవద్గీతాదులు మన జీవితమార్గనిర్దేశకాలు.
4. సంఘజీవులపైన మనం సాటి మనుషులకు సహకరిస్తూ. వారిని ఆదుకొంటూ ప్రవర్తించడం 'మనుష్యయజ్ఞం'
5. మిగిలిన ప్రాణికోటులైన పశుపక్ష్యాదులను ఆహారాదుల ద్వారా తృప్తిపరచడం 'భూతయజ్ఞం'

ఈ అయిదు యజ్ఞాలు నిత్యం నిర్వర్తించాకే, మనిషి స్వసుఖం గురించి చూసుకోవాలి. ఆ యజ్ఞాలు చేయనివాడు కృతఘ్నుడు. ఇహపరాలు లేనివాడు. తన జీవితం సాగడానికి కారణమైన కుటుంబాన్నీ సంఘాన్ని, ప్రకృతినీ, సాటిమానవుల్నీ, దైవాన్నీ విస్మరించేవాడు ద్రోహి.

### ధర్మపత్నీసమేతస్య......

ఎందరో స్త్రీలు - పూజా పురస్కారాలనీ జపతపాలనీ నిత్యం తమ భర్తలే చేసేస్తూ పుణ్యాన్ని మూటకట్టేసుకుంటున్నారనీ, ఇటు ఇంటి పని అటువంట పనీ ఇంకా కొందరి విషయంలో అటు కార్యాలయపుపనీ కారణంగా 'దేవుడి'కి సమయమే వెచ్చించే తీరికలేని కారణంగా పాపాత్మురాళ్లమై పోతున్నా మనీ-భాద పడుతూంటారు.'పతి' అనే పదానికి 'ఆ పతికి భార్య' అనే అర్థంలో 'పత్యుర్నోయజ్ఞ సంయోగే' అనే సూత్రం చేత నకారమూ ఆ మీద ఈ కారమూ వచ్చి 'పత్ న్ ఈ పత్నీ' ఔతుందని సంస్కృత వ్యాకరణకర్త పాణిని మహర్షి చెప్పాడు. ఈ 'పత్నీ' అనే మాటకి 'యజ్ఞ సంయోగం' అనే అర్థంపై సూత్రం ద్వారా లభించడం వల్ల, తన భర్త అతి సామాన్యమైన చిన్న సత్యనారాయణవ్రతం దగ్గిరనించి ఎంతో పెద్దదై వాజపేయి మహా యాగం వరకూ దేన్ని చేసినా, తన దరఖాస్తంటూ ఏమి అక్కరలేకుండానే భార్య అయిన తనకి సగం పుణ్యం ఆ చేసిన కర్మనుండి వచ్చి తీరుతుంది. అందుకే 'ధర్మపత్నీ సమేతస్య' అని సంకల్పం చెప్పడం. 'తన పాప పుణ్యాల్లో భార్యకి వాటా ఉంటుందా ? ఎంత? అని అడిగిన 'ఒకప్పటి వాల్మీకి' కి నారదుడు చెప్పిన సమాధానం 'భార్యకి భర్త పుణ్యంలో సగం వాటా ఉంటుంది. పాపం ఆమెకి అసలు చెందనేచెంద'దని. పెళ్ళిలో 'శ్మశ్రుదత్తం ధరే' అంటూ వరుడు మెడలో జందె వేసుకుంటాడు. జందెం ఆచారం లేని కుల్లాల్లో నీటిని అచమనంచేసి పోక చెక్కని వేళ్లతో పైకి విసురుతారు. ఆ క్షణం నుంచి సగ ఫలాన్ని ఇయ్యడానికి నిర్ణయించినట్టన్నమాట. కాబట్టి తెలివైన భార్య 'భర్తను రోజూ జపానిక్కూర్చోబెడితే చాలు'

26 December 2007 21:27:05

VYSYA PROFESSIONALS ASSOCIATION
VYSPRO INDIA
Regd. No. 5837 of 1998

# VYSPRO-INDIA

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **Srinivas Rao R** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao

కల్యాది 5109 శాలివాహనశకం 1930
చాంద్రమాన శ్రీ సర్వధారినామ సంవత్సర
ఆషాఢ కృష్ణ అమావాస్య శుక్రవారం మొదలు
భాద్రపద శుద్ధ పాడ్యమి ఆదివారం వరకు
హిజిరా 1429 రజబ్ చ 28 మొదలు షాబాన్ చ 28 వరకు

# 2008
# ఆగష్టు AUGUST

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-42 | 6-29 | 15 | 5-46 | 6-23 |
| 7 | 5-44 | 6-27 | 22 | 5-47 | 6-19 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా. 4.30-6.0<br>యమ మ. 12.0-1.30<br>దు(48ని) సా 5.59 | **31** ౮<br>భాద్రపద శుద్ధ పాడ్యమి రా 12-14<br>పూర్వఫల్గుణి రా 1-9<br>వ ప 9-17 మొ 10-53 కు | **3** ౧౧<br>విదియ మ 1-04 మఘ సా 5-29<br>వ ఉ 5-44 మొ 7-18 కు<br>వ రా 1-28 మొ 3-04 కు | **10** ౧౮<br>నవమి సా 4-48<br>అనూరాధ రా 2-42<br>శేవ ఉ 6-23 కు | **17** ౨౫<br>కృష్ణ పాడ్యమి రా 2-12<br>ధనిష్ఠ మ 2-52<br>వ రా 10-14 మొ 11-52 కు | శక భాద్ర **24** ౧<br>అష్టమి మ 3-40<br>కృత్తిక ప 10-29<br>వ రా 1-23 మొ 2-53 కు |
| **MON సోమ**<br>రాహు ఉ. 7.30-9.0<br>యమ ప. 10.30-12.0<br>దు. మ. 3.21, సా 4.55 | (పండుగలు వ్రత విశేషాలు) | **4** ౧౨<br>తదియ ప 12-10<br>పూర్వఫల్గుణి సా 5-24<br>వ రా 12-42 మొ 2-17 కు | **11** ౧౯<br>దశమి సా 6-48<br>జ్యేష్ఠ తె 5-19<br>వ ఉ 8-54 మొ 10-40 కు | **18** ౨౬<br>విదియ రా 1-52<br>శతభిషం మ 3-27<br>వ రా 9-52 మొ 11-28 కు | **25** ౨<br>నవమి మ 1-13<br>రోహిణి ఉ 8-51<br>వ మ 2-04 మొ 3-34 కు |
| **TUE మంగళ**<br>రాహు మ. 3.00-4.30<br>యమ ప. 9.00-10.30<br>దు. ప. 9.16, ప 10.29 | | **5** ౧౩<br>చవితి ప 11-54<br>ఉత్తరఫల్గుణి సా 5-48<br>వ రా 2-31 మొ 4-10 కు | **12** ౨౦<br>ఏకాదశి రా 8-48<br>మూల పూర్తి<br>వర్జ్యము లేదు | **19** ౨౭<br>తదియ రా 1-03<br>పూర్వాభాద్ర మ 3-34<br>వ రా 1-18 మొ 2-55 కు | **26** ౩<br>దశమి ప 10-46 మృగశిర ఉ 7-11 ఉపరి ఆర్ద్ర తె 4-18<br>వ మ 1-39 మొ 3-09 కు |
| **WED బుధ**<br>రాహు ప. 12.00-1.30<br>యమ ఉ. 7.30-9.00<br>దు. మ. 12.06 | | **6** ౧౪<br>పంచమి ప 11-49<br>హస్త సా 6-43<br>వ రా 3-11 మొ 4-52 కు | **13** ౨౧<br>ద్వాదశి రా 10-40 మూల ఉ 7-51<br>వ ఉ 6-04 మొ 7-50 కు<br>వ సా 6-23 మొ 8-08 కు | **20** ౨౮<br>చవితి రా 11-49<br>ఉత్తరాభాద్ర మ 3-12<br>వ రా 2-50 మొ 4-24 కు | **27** ౪<br>ఏకాదశి ఉ 8-23<br>పునర్వసు తె 4-06<br>వ సా 4-12 మొ 5-48 కు |
| **THU గురు**<br>రాహు మ. 1.30-3.0<br>యమ ఉ. 6.00-7.30<br>దు. ప. 12.29, సా 5.21 | | **7** ౧౫<br>షష్ఠి ప 12-24<br>చిత్ర రా 8-07<br>వ రా 2-08 మొ 3-51 కు | **14** ౨౨<br>త్రయోదశి రా 12-13<br>పూర్వాషాఢ ప 10-12<br>వ సా 6-52 మొ 8-36 కు | **21** ౨౯<br>పంచమి రా 10-09<br>రేవతి మ 2-28<br>వర్జ్యము లేదు | **28** ౫<br>ద్వాదశి ఉ 6-08 ఉపరి త్రయోదశి రా 3-02 పుష్యమి రా 2-51<br>వ ప 11-41 మొ 1-12 కు |
| **FRI శుక్ర**<br>రాహు మ. 10.30-12.0<br>యమ మ. 3.00-4.30<br>దు. ఉ. 8.21, మ 12.55 | శక శ్రావ **1** ౯<br>● కృష్ణ అమావాస్య సా 4-07<br>పుష్యమి సా 6-51<br>వర్జ్యము లేదు | **8** ౧౬<br>సప్తమి మ 1-29<br>స్వాతి రా 9-59<br>వ తె 4-06 మొ | **15** ౨౩<br>చతుర్దశి రా 1-23<br>ఉత్తరాషాఢ ప 12-13<br>వ సా 4-28 మొ 6-10 కు | **22** ౩౦<br>షష్ఠి రా 8-12 అశ్వని మ 1-23<br>వ ప 9-34 మొ 11-06 కు<br>వ రా 10-27 మొ 11-58 కు | **29** ౬<br>చతుర్దశి రా 2-27<br>ఆశ్లేష రా 1-53<br>వ మ 3-09 మొ 4-42 కు |
| **SAT శని**<br>రాహు ప. 9.00-10.30<br>యమ మ. 1.30-3.00<br>దు. ఉ. 6.25, ఉ 7-13 | **2** ౧౦<br>శ్రావణ శుక్ల పాడ్యమి మ 2-25<br>ఆశ్లేష సా 5-59<br>వ ఉ 7-12 మొ 8-45 కు | **9** ౧౭<br>అష్టమి మ 2-59 విశాఖ రా 12-12 శేవ ఉ 5-50 కు<br>వ తె 4-37 మొ | **16** ౨౪<br>◯ పూర్ణిమ రా 1-03<br>శ్రవణం మ 1-47<br>వ సా 5-57 మొ 7-37 కు | **23** ౩౧<br>సప్తమి సా 6-01<br>భరణి ప 12-02<br>వ రా 11-16 మొ 12-46 కు | **30** ౭<br>● అమావాస్య రా 1-08<br>మఘ రా 1-19<br>వ మ 1-36 మొ 3-01 కు |

### పండుగలు వ్రత విశేషాలు

1 శ్రీ జ్యోతిర్భీమేశ్వర వ్రతం
కేతుగ్రస్త సూర్యగ్రహణం
2 పింగళి వెంకయ్య జయంతి
3 ఆశ్లేషాకార్తె
5 శ్రావణమంగళగౌరీవ్రత ప్రారంభం
6 నాగపంచమి
7 సూర్యషష్ఠి
13 దామోదర ద్వాదశి
దధి వ్రతారంభం
15 వరలక్ష్మీవ్రతం
భారత స్వాతంత్ర్యదినం
16 శ్రావణపూర్ణిమ, రక్షాబంధం
రాహుగ్రస్త చంద్రగ్రహణం
17 మఘాకార్తె
సింహసంక్రాంతి ఉ 7-29
హరిపద పుణ్యకాలం
షాబిబరత్
20 సంకష్టచతుర్థివ్రతం ప్రారంభం
24 శ్రీ కృష్ణజయన్తి, కృష్ణాష్టమి
29 మాసశివరాత్రి
30 అగ్నిసావర్ణికామన్వాది
పుబ్బకార్తె రా 3-57
పోలాల అమావాస్య
కుశగ్రహణం

Designed & Printed by 98490 30308

*With Best Compliments from...*
Gudimetla Lakshminarayana
Managing Director

RDPC

# RD Pollution Controls Pvt. Ltd.

Air, Dust & Fume Pollution Control, Bag Filters, Cyclones, Scrubbers,
Unit Filters, Centrifugal Fans, Ventilation Systems, Pnuematic Conveying Systems.

D-59, Phase IV Extn., IDA, Jeedimetla, Hyderabad 500 055, Ph: +91-40-23095976, Fax: +91-40-23095975, www.rdpolutioncontrols.com, e-mail: rdpc@sifi.com

# ధర్మసందేహాలు

Kotha Ramanandam

## గుడికి ఏ సమయంలో వెళితే మంచిది?

ఉదయ కాలంలో శ్రీహరి ఆలయానికి, సాయంత్రపు వేళలో శ్రీశంకరుని గుడికి వెళ్లాలనేది పెద్దలమాట. శ్రీహరి కారకుడు (జీవించి ఉండగా కలిగే అవరాధాలను తొలగించేవాడు, మనకు జీవన సమరంలో ఎదురయేటటువంటి చిక్కులన్నింటినీ, మన బుద్ధిలో ప్రవేశించి ఉపాయాన్ని అందించి తొలగించేవాడున్ను), కాబట్టి ఆయనను ప్రతిరోజు ప్రారంభమయే వేళల్లో సేవించాలి. ఇక, శంకరుడు లయకారకుడు కాబట్టి, ఆయనను రోజు పూర్తవుతున్న సమయంలో కొలవాలి. ప్రాతః కాలంలో శ్రీహరి దర్శనంకాగానే బాలభోగం అల్పాహారం) లభిస్తుంది. శ్వాసకోశ వ్యాధుల్ని మాయం చేసే తులసి తీర్థాన్ని, ఇటు ఐహికంగాను అటు ఆయుష్మికంగాను స్వీకరించాలి. గుడికి వెళ్ళాలిన సమయాల గురించి ఇందాక తీరు సమాధానమైతే, మనకి తగిన సమయమంటూ ఉన్న సమయంలో గుడికి వెళ్లాలనేది అసలు సమాధానం. ఎదో మొక్కుబడిగా దైవాన్ని అలా హడావిడిగా చూసేసి వెనుదిరగడం కంటే, ఏ తొందరాలేని రోజున నిదానంగా దైవాన్ని దర్శించడం ఉత్తమం. నేటి సమకాలీన పరిస్థితులను బట్టిచూస్తే ఆలయంలో రద్దీ ఉండని రోజున వెళ్ళడమే మంచిది. ఎందుకంటే ఆలయంలో భక్తులు కిటకిట లాడుతుండే రోజుల్లో మన దృష్టి దైవం మీదకంటే జనంరద్దీ కారణంగా ఇక్కడ నుంచి ఎప్పుడు బయట పడతామా అనేదానిమీదే ధ్యాస ఉంటుంది.

## శివలింగ విశిష్టత ఏమిటి?

'లింగం' అనే మాటలో 'లిం' అంటే ప్రపంచంలోని చరాచర వస్తువులు లయమయే స్థలం 'గం' అంటే అలా లయమైన సకల జీవకోటి విరిగి దానినుంచి ఉద్భవించడం.

లింగం క్రింది భాగం నాలుగు భుజాలు కలిగి ఉంటుంది. అది బ్రహ్మభాగం, మధ్యభాగం ఎనిమిది భుజాలు కలిగి ఉంటుంది. అది పాన వట్టం అనే పీటలో అమరి ఉంటుంది. అది విష్ణుభాగం. పైన ఉండేది రుద్రభాగం. ఇలా శివలింగంలో త్రిమూర్తులూ ఉంటారు. అందుకే ఎంతో విశిష్టమైనది.

## దేవేరులంతా స్వామివారి విగ్రహాలకి ఎడంపక్కనే ఎందుకుంటారు ?

ఒక ఇల్లుందనుకుందాం. ఇటు పక్కవంట, అటుపక్క పడక, ఇటు నడవ, అంటూ ఒక శాస్త్రం ప్రకారం ఉంటోందా? లేదా ? అలాగే ఆగమశాస్త్రం వ్యక్తి శరీరాన్ని నిలువుగా రెండు భాగాలుగానూ, అడ్డంగా రెండు భాగాలు గానూ విభజించింది. బొడ్డునించి పైభాగాన్ని పవిత్రమనీ, బొడ్డునించి కింది భాగాన్ని అపవిత్రమనీ నిర్ణయిస్తూ అలా విభజించినందుకు గుర్తుగా 'మొలతాడు లేదా వడ్డాణం లేదా మొలనూలు' అనే దాన్ని ఏర్పాటుచేసింది. ఈ కారణంగానే బొడ్డునించి పై భాగానికి బంగారు ఆభరణాలనీ, బొడ్డు కిందిభాగానికి అందెలు, నూపురాలూ, మట్టెలూ మొదలైన వెండి ఆభరనాలనీ, బొడ్డు కింది భాగానికి అందెలు, నూపురాలూ, మట్టెలూ మొదలైన వెండీ ఆభరణాలనీ శాస్త్రసమ్మతమని చెప్పారు పెద్దలు. ఈ ప్రకారంగానే వ్యక్తి శరీరాన్ని నిలువుగా రెండు భాగాలుగా విభజన చేసి ఒక ప్రక్కన కుడి లేదా సవ్య లేదా దక్షిణభాగమనీ, రెండవ పక్కన ఎడమ లేదా అపసవ్య లేదా వామభాగమనీ అన్నారు పెద్దలు. కుడివైపున భాగానికున్న బలం గానీ, శరీరపు కొలతగానీ ఎడమవైపుకి ఉండదు. కనీసం కొలతలో నూలు వాసి తేడా అయినా ఉండి తీరుతుంది. బలం విషయం స్పష్టంగా తెలుస్తూనే ఉంటుంది కదా ! ఈ కుడి భాగాన్ని శివునికి సంకేతంగానూ ఆ ఎడమ భాగాన్ని శక్తికి సంకేతంగానూ ఏర్పాటు చేస్తూ ఈ కుడి ఎడమల సంయోగమే 'వ్యక్తి శరీర' మనీ రెండూలేనిదే వ్యక్తే లేడనీ చెప్పారు. అర్ధనారీశ్వర రూపమంటే ఇదే. ఒక వైపునించి ఆలోచన రాగానే మరోపక్కనించి ఆచరణకి ఉత్సాహం కలిగినప్పుడే ఏ వ్యక్తి అయినా, ఏకార్యాన్నైనా చేయగలుగుతాడు. ఈ ఎడమ భాగం 'స్త్రీ భాగం కాబట్టి 'శక్తి భాగం' కాబట్టి ఆ దేవేరులని ఈ ఎడమవైపే ఉంచుతారు. దంపతులు కూడా ఇలానే నిలబడాలి. ఆశీర్వాచనానికి దణ్ణం పెట్టినప్పుడు కూడా ఈ విధంగానే పెట్టాలి. ' ఒక పక్క లాగుతూంటే నేనేం చెయ్యగలను ?' అనే నానుడికి అర్థం ' ఇద్దర్లో ఒకరు వ్యవిరేకిస్తున్నారని'

## మొక్కు అంటే ఏమిటి ? ఎందుకు ?

'మొక్కు' అనే మాటకి నమస్కారమని అర్థం. ఈనాడు 'మొక్కు' అంటే - ఈ పని జరిగితే ఏదో ఇస్తానని లేదా కొండకి వచ్చి నీదర్శనం చేస్తానని చెప్పి ఇచ్చే వస్తువుగాని రాకపోకలని గాని అర్థమౌతుంది. నిజానికి భగవంతుడు ఏ మొక్కునీ కావాలనికోరడు. ఆయన మనతో అన్నదొకటే 'పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతీ తమహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః "అని ఎవరయితే పత్రాన్ని నాకిస్తారో (ఆకులపూజ), పుష్పాలని నాకందిస్తారో (పుష్పపూజ). ఫలాన్ని నాపరం చేస్తారో (ఫలనైవేధ్యం), నీటిని నాకుపోస్తారో (అభిషేకం) ఆ విధంగా ఇచ్చిన వారికి ఎల్లవేళలా క్షేమాన్ని కలగజేస్తూ ఆయా భక్తులిచ్చిన వాటిని ప్రేమతో స్వీకరిస్తానని పరమేశ్వరుడన్నాడని పై శ్లోకానికర్థం. నిజానికి పత్రమంటే ఆకుపూజ అనేది పై అర్థమయినా పత్రాకారంలో ఉండే హృదయాన్ని ఆయన పరం చెయ్యాలి. అలాగే ఫలమంటే పండుని నైవేధ్యం పెడుతున్నా ఆనాటి ఫలమంటే పండుని నైవేధ్యం పెడుతున్నా ఆనాటి పూజా ఫలాన్ని ఆయనకి సమర్పించాలి.

అదే తీరుగా పుష్పపూజని పైకి చేస్తున్నా మంత్రపుష్పాన్ని ( ధాతా పురస్తాద్యముదజహార....మంత్రాలున్నాయి) ఆయనకు ఇవ్వాలి. ఆయన పేరుచెప్పి కొందరికి ఆహారనివేదనాన్ని చేస్తూ మానవసేవలో భాగంగా వారికి అర్ఘ్యజలాన్ని ఇవ్వాలి. (చేతులు కడుక్కునేందుకు ఇచ్చే నీరు) ఇంతే తప్పమొక్కులనేవి మన అవసరాన్ని బట్టి మనమిస్తుంటే ఆయన కాదు ఔనూ అనడు. అది మనం ఏర్పాటుచేసుకున్నది. అయితే ఒకస్థాయి వరకు 'మొక్కు' మీద గౌరవం ఉండాల్సిందే. మొక్కుపేరిట చేతిని నరుక్కోవడం, నాలుక తెగకోసుకోవడం వంటి భీభత్స, జుగుప్సదృశ్యాలు కన్పిస్తుంటా లోకంలో దీనివల్ల భగవంతుడు సంతోషించడు సరికదా, ఇతన్ని నమ్ముకొచ్చిన శరీరం విలవిల్లాడుతుంది కాబట్టి పాపాన్ని జమచేస్తాడు కూడా.

## గుడికి తలస్నానం చేసి వెళ్ళాలంటారు. నిజమేనా ?

' తల స్నానం' అన్నమాట గురించి కొంచెం వివరంగా చెప్పుకోవాలి. పాలని కాచవలసివస్తే అమాంతం ఆ పాలని నిప్పులలో పోసెయ్యం. ముందుగా పాలని ఓ గిన్నెలో పోసి ఆ పాలని కాస్తాం. ఇదే విధానాన్ని తల స్నానానికి కూడా అన్వయించుకుంటేమనకి పవిత్రమయిన ఆలోచనలే కలగాలి. ఆ ఆలోచనలని పరమేశ్వరుని ముందు పెట్టి, వాటిని అమలుచేయడానికి తద్వారా మనం సుఖశాంతుల్నీ, విజయాన్నీ పొందడానికి తగిన అనుమతిని కోరాలి. ఆలోచనలని నేరుగా భగవంతుడి ముందు పెట్టలేం. తల ఆలోచనలకి స్థానం కాబట్టి, ఆ ఆలోచనలు ఉన్న తలని పరిశుభ్రం చేసుకొని స్వామి ముందుకు వెళ్ళాలి. గుండు చేయించుకోవడం కూడా ఇందుకే 'దుష్టమైన ఆలోచనలని విసర్జిస్తున్నా'ననీ అహంకారాన్ని వీడుతున్నాననీ చెప్పడానికే గుండు చేయించుకుంటారు. గుండు చేయించుకున్న మరుక్షణం నుంచి దురాలోచనలకు దూరంగా వుంటూన్నానని చెప్పటమే అర్థం. కాబట్టి ఆలోచనలు పవిత్రంగా లేనప్పుడు తలస్నానం చేసి కూడా ప్రయోజనం లేదు.

## శ్రీవారి గడ్డం కింద తెల్లగా ఎందుకు పెడతారు ?

భృగుమహర్షి పాదతాడన ఫలితంగా లక్ష్మీదేవి వైకుంఠాన్ని వీడి కొల్లాపురాన్ని చేరింది. పిదప వేదనారాయణుడు కూడా భూలోకంలో నవ అవతారాన్ని దాల్చాడు. వెంకటాద్రి మీద తపస్సు చేయడం ప్రారంభించాడు. ఆ సమయంలో ఆ స్వామి చుట్టూ పుట్టవెలసింది ఆ రాజ్యమేలుతున్న రాజుగారి ఆవుల మందలో ఉన్న కామధేనువు ప్రతి దినం ఆ పుట్ట దగ్గర వచ్చి తనపొదుగులోని పాలు ఆ పుట్టలో స్వామి వారికి నైవేధ్యంగా ఇస్తూదేది. ఆ ఆవుల మందను కాస్తున్న గొల్లవాడు ఒక రోజు ఆ దృశ్యం చూసి పట్టరాని కోపంతో తన చేతిలో ఉన్న గొడ్డలితో ఆ ఆవుపై దెబ్బవేశాడు. ఆ దెబ్బ నారాయణుడి గడ్డం కింద తగిలింది. ఆ చిహ్నంగా ఇప్పటికీ స్మామివారికి ఆ ప్రదేశంలో వెన్నని పూస్తుంటారు.

## కొబ్బరికాయ ఎందుకు కొడతాం ?

వినాయకుడి అవతారం గురించి మనం కొంచెం ఆలోచిస్తే ప్రతి చిన్న విషయంలోనూ ఆయన గూర్చి మనకొక తత్వంస్ఫురిస్తుంది. వినాయకుడికి మనం కొబ్బరికాయ ఎందుకు కొడతాం ? ఒకప్పుడు విఘ్నేశ్వరుడు తండ్రియైన పరమ శివుని చూసి నాకు నీ తలను బలిగా ఇవ్వు అని అడిగాడట. తలను ఉత్తమాంగం అంటారు. మనకున్న వస్తువులలో పరమశ్రేష్టమైన వస్తువును త్యాగం చేయడమే కదా భక్తి. ఈశ్వరుడు త్రయంబకుడు - మూడు కళ్ళవాడు. తన తలకు సమానమైన వస్తువునొకదానిని సృష్టించాడు. ఆ వస్తువే మూడుకళ్ళు గల కొబ్బరికాయ. కొబ్బరికాయను పగుల గొడితే అందులోంచి తియ్యటి నీరు లభించినట్టు, దేవుడి ముందు మన అహంకారాన్ని పగుల గొడితే అత్మానుభూతి అనే మధుర జలం లభిస్తుందన్నమాట.

## పువ్వులతో ఎలా పూజించాలి ?

మధ్యమా2నామికా మధ్యే పుష్పం సంగృహ్యా పూజయేత్ అంగుష్ట తర్జన్య గ్రాహ్యం నిర్మాల్య మపనేదయేత్

మధ్యవేలికి, ఉంగరపు వేలికీ మధ్యలోనికి పుష్పాన్ని తీసుకుని పూజించాలి. ముందురోజు ఉపయోగించిన పూలను (నిర్మాల్యం) బొటనవేలితో, చూపుడు వేలితో తీసివేయాలి.

రథ సప్తమి నాడు జిల్లేడు ఆకులతో స్నానమెందుకు చేయాలి. ?

రథ సప్తమి నాడు జిల్లేడు ఆకులను నెత్తిన పెట్టుకుని స్నానం చేయాలని శాస్త్రం చెబుతొంది. తరచి చూస్తే దీని వెనుక కారణాలు అర్థమవుతాయి. జిల్లేడు ఆకులు శివునికి ఎంతో ప్రియమైనవి. శివునికి, జిల్లేడు ఆకులకీ ఎలాంటి పోలికలున్నాయో చూడండి. శివుడు లయకారుడు. విధ్వంసాన్ని సృష్టించేవాడు - స్మశానంలో నివసించేవాడు. జిల్లేడు కూడా అంతే. జిల్లేడు మొక్క ఎక్కువగా పాడుబడిన పరిసరాల్లోనే కనిపిస్తుంది.దారిద్ర్యానికీ, శిథిలత్వానికీ జిల్లేడు సంకేతంగా చెబుతారు.పక్షపాతబుద్ధితో తీర్పు చెప్పే న్యాయమూర్తి గృహం, తప్పుడు సాక్ష్యమిచ్చే వ్యక్తి గృహం జిల్లేడు మొక్కలకు అవాసమవుతాయని ఒక సామెత. ఇక సూర్యునికీ, శివునికీ ఉన్న పోలికలు చూడండి. శివుడు లోకాలను దగ్ధంచేస్తే, సూర్యుడు జీవులను దగ్ధం చేస్తాడు. శివుడు లోకాలను ప్రళయం వైపు నడిపిస్తే, సూర్యుడు జీవులను మృత్యువు వైపు నడిపిస్తాడు. అందుకే జిల్లేడు శివునికి ఎంత ప్రీతికరమైనదో సూర్యునికీ అంతే ప్రీతికరమైనది. జిల్లేడును సంస్కృతంలో అర్కపత్రమంటారు. సూర్యునికి అర్కుడనే పేరుంది.

## పెళ్ళికి ముందు గౌరీ పూజ దేనికి?

పెళ్ళికి ముందు కన్యలు గౌరీ పూజ చేస్తారు. ఈ ఆచారం ఇంచుమించు భారతదేశమంతటా ఉంది. శ్రీ కృష్ణుని ప్రేమించి అతణ్ణే పెళ్ళాడాలనుకున్న రుక్మిణీదేవి కూడా గౌరీ పూజ చేసింది. అయితే గౌరీ పూజ ఎందుకు చేయాలి ? లక్ష్మి దేవినో, సరస్వతినో పూజించవచ్చు కదా ? అంటారేమో... పెళ్లికి ముందు. పెళ్లి తర్వాత ఎందరో ఆడపిల్లల అనుభవం చూడండి. పెళ్ళంటే అంతవరకు పరిచయం లేని కొత్త వ్యక్తితో మమేకంగా జీవించడానికి ప్రారంభం. ఆ వ్యక్తి తాను కలగన్న రాకుమారుడు కాకపోవచ్చు. తాను కోరుకున్నంత సంపన్నులు కాకపోవచ్చు. తాను ఆశించినంత చదువుకున్నవాడు

UVSPRO-INDIA

# VYSPRO-INDIA

## VYSYA PROFESSIONALS ASSOCIATION


VYSPRO INDIA — Regd. No. 5837 of 1998

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** — President | **Ln. G Madhu Mohan** — General Secretary | **B. Srinivas** — Treasurer | **Srinivas Rao R** — Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5109 శాలివాహనశకం 1930
చాంద్రమాన శ్రీ సర్వధారినామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ సోమవారం మొదలు
ఆశ్వియుజ శుద్ధ పాడ్యమి మంగళవారం వరకు
హిజిరా 1429 షాబాన్ చ 29 మొదలు రంజాన్ చ 29 వరకు

# 2008
## సెప్టెంబర్ SEPTEMBER

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-49 | 6-17 | 22 | 5-50 | 6-00 |
| 7 | 5 49 | 6 11 | 22 | 5 50 | 5 55 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా. 4.30-6.0<br>యమ మ. 12.0-1.30<br>దు(48ని) సా 5.59 | **పండుగలు వ్రత విశేషాలు**<br>1 చంద్రోదయము<br>2 రంజాన్‌మాసం ప్రారంభం<br>3 వినాయకచవితి<br>4 ఋషిపంచమి<br>5 సూర్యషష్ఠి, స్కందషష్ఠి | **7** ౧౫<br>అష్టమి పూర్తి<br>అనూరాధ ప 9-51<br>వ సా 4-03 మొ 5-49 కు | **14** ౨౨<br>చతుర్దశి మ 2-32 శతభిషం<br>రా 11-04 శేవ ఉ 7-24 కు<br>వ తె 5-31 మొ | **21** ౨౯<br>సప్తమి రా1-48 రోహిణి సా4-54<br>వ ప 9-27 మొ 10-57 కు<br>వ రా 9-29 మొ 10-59 కు | **28** ౫<br>చతుర్దశి ప 12-57<br>పూర్వఫల్గుణి ఉ 8-47<br>వ సా 4-02 మొ 5-38 కు |
| **MON సోమ**<br>రాహు ఉ. 7.30-9.0<br>యమ ప. 10.30-12.0<br>దు. మ. 3.21, సా 4.55 | శకభాద్ర **1** ౯<br>భాద్రపద శుద్ధ విదియ రా 11-47<br>ఉత్తరఫల్గుణి రా 1-26<br>వ ఉ 8-25 మొ 10-02 కు | **8** ౧౬<br>అష్టమి ఉ 6-53<br>జ్యేష్ఠ ప 12-27<br>వర్జ్యము లేదు | **15** ౨౩<br>○ పూర్ణిమ మ 2-14<br>పూర్వాభాద్ర రా 11-17<br>శేవ ఉ 7-08 కు | **22** ౩౦<br>అష్టమి రా 11-21<br>మృగశిర మ 3-14<br>వ రా 11-04 మొ 12-34 కు | **29** ౬<br>● అమావాస్య ప 12-32<br>ఉత్తరఫల్గుణి ఉ 8-58<br>వ సా 5-35 మొ 7-13 కు |
| **TUE మంగళ**<br>రాహు మ. 3.00-4.30<br>యమ ప. 9.00-10.30<br>దు. ప. 9.16, ప 10.29 | **2** ౧౦<br>తదియ రా 11-51<br>హస్త రా 2-13<br>వ ప 10-06 మొ 11-45 కు | **9** ౧౭<br>నవమి ఉ 8-55 మూల మ 3-02<br>వ మ 1-15 మొ 3-01 కు<br>వ రా 1-35 మొ 3-20 కు | **16** ౨౪<br>కృష్ణ పాడ్యమి మ 1-22<br>ఉత్తరాభాద్ర రా 11-02<br>వ ఉ 8-47 మొ 10-22 కు | **23** ౩౧<br>నవమి రా 9-0<br>ఆర్ద్ర మ 1-36<br>వ రా 12-50 మొ 2-20 కు | **30** ౭<br>ఆశ్వియుజ శుక్ల పాడ్యమి ప 12-37<br>హస్త ప 9-37<br>వ సా 6-0 మొ 7-40 కు |
| **WED బుధ**<br>రాహు ప. 12.00-1.30<br>యమ ఉ. 7.30-9.00<br>దు. మ. 12.06 | **3** ౧౧<br>చవితి రా 12-27<br>చిత్ర రా 3-29<br>వ ప 10-38 మొ 12-19 కు | **10** ౧౮<br>దశమి ప 10-50<br>పూర్వాషాఢ సా 5-26<br>వ రా 2-07 మొ 3-51 కు | **17** ౨౫<br>విదియ ప 12-15<br>రేవతి రా 10-22<br>వ ప 10-42 మొ 12-16 కు | శక ఆశ్వి **24** ౧<br>దశమి సా 6-48<br>పునర్వసు ప 12-04<br>వ రా 7-38 మొ 9-09 కు | 5 ఉపాధ్యాయదినోత్సవము<br>పాపహరగౌరీవ్రతము<br>6 ఆముక్తాభరణసప్తమి<br>7 దూర్వాష్టమి<br>9 నందానవమి, కేదారనవమి<br>10 గజలక్ష్మీవ్రతం<br>11 వామన జయంతి |
| **THU గురు**<br>రాహు మ. 1.30-3.0<br>యమ ఉ. 6.00-7.30<br>దు. ప. 12.29, సా 5.21 | **4** ౧౨<br>పంచమి రా 1-31<br>స్వాతి తె 5-14<br>వ ప 9-29 మొ 11-12 కు | **11** ౧౯<br>ఏకాదశి ప 12-24<br>ఉత్తరాషాఢ రా 7-30<br>వ రా 11-46 మొ 1-28 కు | **18** ౨౬<br>తదియ ప 11-39<br>అశ్విని రా 9-20<br>వ సా 5-31 మొ 7-03 కు | **25** ౨<br>ఏకాదశి సా 4-50<br>పుష్యమి ప 10-47<br>వ రా 11-02 మొ 12-34 కు | 13 శనిత్రయోదశి<br>ఉత్తరఫల్గుణీకార్తె సా6-55<br>14 అనంతపద్మనాభవ్రతం<br>16 మహాలయ పక్షారంభం<br>17 కన్యాసంక్రాంతి ఉ॥ 7-51<br>18 ఉండ్రాళ్ళతద్ది (తదియ)<br>19 భరణి మహాలయము |
| **FRI శుక్ర**<br>రాహు మ. 10.30-12.0<br>యమ మ. 3.00-4.30<br>దు. ఉ. 8.21, మ 12.55 | **5** ౧౩<br>షష్ఠి రా 3-01<br>విశాఖ పూర్తి<br>వ ప 11-20 మొ 1-04 కు | **12** ౨౦<br>ద్వాదశి మ 1-36<br>శ్రవణం రా 9-10<br>వ రా 1-22 మొ 3-02 కు | **19** ౨౭<br>చవితి ఉ 8-42<br>భరణి రా 8-02<br>వ ఉ 6-25 మొ 7-56 కు | **26** ౩<br>ద్వాదశి మ 3-08<br>ఆశ్లేష ప 9-45<br>వ రా 9-25 మొ 10-59 కు | 22 మధ్వాష్టమి, రుద్రాష్టమి<br>షహదత్ హజరత్ అలి<br>26 జుమాతుల్‌విడ, యతిమహాలయః<br>27 మాసశివరాత్రి, కలియుగాది<br>శనిత్రయోదశి, హస్తాకార్తె ప 12-55<br>28 శస్త్రహతాదీనాం మహాలయః<br>షాబిక్వీద్ర |
| **SAT శని**<br>రాహు ప. 9.00-10.30<br>యమ మ. 1.30-3.00<br>దు ఉ 6 25 ఉ 7-13 | **6** ౧౪<br>సప్తమి తె 4-52<br>విశాఖ ఉ 7-23<br>వ ప 11-47 మొ 1-32 కు | **13** ౨౧<br>త్రయోదశి మ 2-19<br>ధనిష్ఠ రా 10-22<br>వ తె 5-46 మొ | **20** ౨౮<br>పంచమి ఉ 6-33 ఉపరి షష్ఠి<br>రా 3-31 కృత్తిక సా 6-33<br>వ ఉ 7-18 మొ 8-48 కు | **27** ౪<br>త్రయోదశి మ 1-51<br>మఘ ప 9-04<br>వ సా 4-59 మొ 6-34 కు | 29 మహాలయ అమావాస్య<br>30 శరన్నవరాత్రి వ్రతారంభము<br>దౌహిత్రకృతమహాలయః<br>చంద్రోదయము<br>బ్యాంక్ అర్థసంవత్సర అకౌంట్స్ ముగింపురోజు |


Designed & Printed by 98490 30308



a complete
BUSINESS SOLUTION for

Financial Accounting
Inventory Management
Purchase Management
Order Management
Receivables & Payables
Sales Information System
Production
Purchase Processing
Central Excise
VAT, ETDS & Service Tax
Payroll Information System
All Statutory Reports

Goodwill
... an ERP Concept

7-1-396/2/10/22, BK Guda, Street # 3
SR Nagar, Hyderabad-38
Tel: 040 6662 3700, 040 6661 0391
e-Mail: dayakar_gelli@yahoo.com

Cost effective solution
for any other ERP...
Contact: Dayakar Gelli 98490 26209

Complete flexibility for inputs & outputs
with DTR technology

UVSPRO-INDIA

# ముత్యమంతా పసుపు ముఖమెంతో ఛాయ

శ్రీమతి కె. నాగవేణి మల్లికార్జున కడవ

**పసుపు** పూజలకు, వంటలకు, మాత్రమే కాకుండా సహజ సౌందర్య సాధనంగాను నిత్యజీవితంలో ఉపయోగిస్తాము. దీనిలో ఉన్న సుగుణాలు అన్నీ ఇన్నీ కావు. అటు సువాసన, ఇటు ఆరోగ్య రక్షణఅందిస్తూ బహుముఖంగా పనికొస్తుంది. ఆయుర్వేద ఔషద విలువలెన్నింటినో తనలో ఇముడ్చుకున్న పసుపు గురించి ఎంత చెప్పినా తక్కువే. నిజానికి పసుపు ఇంట్లో ఉంటే డాక్టర్ ఇంట్లో ఉన్నట్లే ! అందుకే దీని పేటెంటు కోసం ఎందరో పోటి పడ్డారు.

**రసాయనాలు:** పసుపులో టెర్మెరోన్, జింజిబెరిన్, బర్నోయెల్‌కాప్రిలిక్ యాసిడ్‌తో పాటు సుగంధ ద్రవ్యాలు కూడా ఉంటాయి. పసుపులో "కుర్క్యు మీన్ ఫైట్" కెమికల్ అనే పదార్థం ఎక్కువగా ఉంటుంది.

**ఔషధ విలువలు:** పసుపు చేసే మేలు అంతా ఇంతా కాదు. రోజు వారి జీవితంలో పలురకాల ఉపయోగాలతో పాటు, వైద్యపరంగా అనేక ప్రయోజనాలు అందిస్తుంది.

1. ఆయుర్వేదములో పసుపును రక్త శుద్ధికి, చర్మవ్యాధులకు, గాయాలను మాన్పడానకి ఉపయోగిస్తారు. ఒంట్లో కొలెస్ట్రాల్ తగ్గించడంలో, రక్తనాళాల్లో గడ్డల్ని కరిగించడంలో దిట్ట.
2. శరీరంలో వాపులను నిరోధించటంలోను (యాంటి ఇన్‌ఫ్లమెటరీ) చర్మం పై సూక్ష్మజీవులు చేరి కుళ్లి పోకుండా చేసే పదార్థంలా (యాంటి సెప్టిక్) సూక్ష్మజీవి సంహారిణిగా (యాంటి బాక్టీరియల్) జీవక్రియల్ని రక్షించే పదార్థంగా (యాంటి ఆక్సిడెంట్) బాధా నివారిణిగా (అనాల్జెసిక్) గా పనిచేస్తుందని అంతర్జాతీయ పరిశోధన వెల్లడించింది. అంతేకాదు, కడుపు ఉబ్బరం, అల్సర్లు, గుండె జబ్బుల్ని నివారిస్తుంది.
3. దగ్గు, ఆయాసంతో బాధపడేవారు పసుపు కొమ్ము కాల్చి, పాలలో వేసి పుచ్చుకుంటే ఆయాసం, దగ్గు తగ్గుతాయి.
4. కొంత మందికి శరీరంలో ఇస్నోఫిల్స్ అధికం పాలలో చిటికెడు పసుపు వేసి తీసుకుంటే వీరికి ఉపశమనం కలుగుతుంది.
5. మధుమోహంతో బాధపడేవారు పసుపు, ఉసిరి కాయ పొడి కలిపి పుచ్చుకుంటే మూత్రకోశ వ్యాధులు, ఇతర సమస్యలు రాకుండా చేయడమే కాక శరీరంలో షుగర్ శాతాన్ని తగ్గిస్తుంది.
6. రోజు పసుపును తగు పరిమాణంలో ( 5 గ్రా) తీసుకుంటే, కాన్సర్ లాంటి భయంకరమైన వ్యాధుల నుంచి రక్షణకల్పిస్తుందని హైదరాబాద్‌లోని ఎన్.ఐ.ఎన్.వారు వెల్లడించారు. కాన్సర్ కణాలు పెరగ కుండా చేయగల శక్తి పసుపుకు ఉన్నట్ల పరిశోధనలు తెలియజేస్తున్నాయి.బి
7. మన శరీరంలోని డి.ఎన్.ఎ. దెబ్బతినకుండా కాపాడటమే కాక అవసరమైతే వైద్యపరంగానూ ఉపయోగపడుతుంది.
8. ఐరన్, జింక్ లోపం ఉన్నవారు తరచుగా పసుపు తీసుకుంటే మంచిది.
9. కాళ్ల పగుల్లకు, చర్మరోగాలు రాకుండా ఉండేందుకు చాలా మంది స్నానానికి ముందు పసుపు రాసుకుంటారు. ఒంటికి పెట్టుకునే నలుగు పిండిలో చిటికెడు పసుపు వేస్తే క్రిములు, రింగ్‌వార్మ్ లాంటివి నివారించవచ్చును.
10. పాలల్లో కొద్దిగా పంచదార, చిటికెడ్ పసుపు వేసి మరిగించి పుచ్చుకుంటే జలుబు తగ్గుతుంది.
11. పసుపులో కొద్దిగా నెయ్యివేసి తీసుకుంటే దగ్గు నుంచి విముక్తి దొరుకుతుంది.
12. గుండె పట్టెసినట్లుంటే రెండు గ్రాముల పసుపు తీసుకుని అందులో రెండు టీ స్పూన్ల తేనెకలిపి రోజుకు రెండు సార్లు పీచ్చుకోండి
13. తాజా పసుపు కొమ్ము రసము కొద్దిగా కడుపులోకి తీసుకుంటే పేగుల్లోని క్రిములు నశిస్తాయి.
14. ఉల్లిపాయను కచ్చాపచ్చగా నూరి అందులో ఓ టీ స్పూను పసుపు వేసి, వేడిచేసి పట్టులా వేస్తే వాపు తగ్గుతుంది.
15. పసుపులో కొద్దిగా నీళ్లుకలిపి పేస్టులా చేసికానీ, లేదంటే ఆ పేస్టులో కొద్దిగా నిమ్మ ఆకుల పసరు కలిపి కాని పట్టిస్తే గజ్జి, తామర వంటి చర్మ వ్యాధులు తగ్గుతాయి.
16. రెండు టీ స్పూన్ల ఇంగువ, కాసింత పసుపు ఓ కాగితంపై తీసుకొని, బాగా కలపండి. తర్వాత ఆ మిశ్రమంతోనే కాగితాన్ని చుట్ట చుట్టి కాల్చండి. తద్వారా వెలువడే పొగ మైగ్రెయిన్ తలనొప్పిని తగ్గిస్తుంది. ఆస్మాను తగ్గిస్తుంది.
17. పది గ్రాముల పసుపు 50 గ్రాముల పెరుగులో కలిపి, ఆ మిశ్రమాన్ని రోజుకు రెండు లేదా మూడుసార్లు పుచ్చుకుంటే కామర్లు తగ్గుతాయి.
18. కొద్ది నీళ్లను తీసుకొని వేడి చేయండి. వాటిలో పసుపు ఉప్ప కొద్దికొద్దిగా వేసి పుక్కిలిస్తే టాన్సిల్స్ తగ్గి పోతాయి.

**జాగ్రత్తలు**

1. పసుపును అధిక మోతాదులో తీసుకోకూడదు.
2. కొందరిలో పసుపు చర్మం పొడిగా అయ్యేలా చేస్తుంది. అందుచేత పొడి చర్మం గలవారు ముఖానికి వాడకూడదు.
3. పొట్టలో అల్సర్లు, రక్తం గడ్డకట్టుకు పోయే రుగ్మత, పైత్య నాళం మూసుకుపోవడం వంటి సమస్యలు ఉన్నప్పుడు పసుపును ఉపయోగించకపోవడమే మంచిది.
4 సంతానం కోసం ఎదురు చూసేవారు. గర్భిణులు, పాలిచ్చే బాలింతలు పసుపును మరీ ఎక్కువగా ఉపయేగించక పోవడమే మంచిది.
5. పసుపులో మానుపసుపు, మండపసుపు (కస్తూరి పసుపు) అనే రకాలున్నాయి. వీటని సౌందర్య సాధనాల్లో వాడుతుంటారు.
6. పసుపు ఎక్కువగా తీసుకుంటే విరుగుడుగా నారింజపండు తీసుకోవాలి.

# ప్రయాణాలు / పర్యటనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శ్రీమతి కూర. సుమిత్ర, హైద్రాబాద్

ఒకప్పుడు పర్యటన అంటే యాత్రలకే పరిమితమయ్యేది. రవాణా రంగం ఎంతో అభివృద్ధి చెందిన నేటి కాలంలో పర్యాటన ఎంతో సులువయింది. కొన్ని జాగ్రత్తలు పాటించితే పర్యటన ఎంతో ఆనందదాయకము మరియు చిరస్మరణీయము కాగలదు. అవి

1. వీలైనంత ముందుగానే ప్రయాణతేదీ, ప్రణాళికలను నిర్ణయించుకొండి.
2 పర్యాటకకులు ఒక బృందంగా ఏర్పడి పర్యటిస్తే మంచిది. ఒకరికొకరు ఆసరాగా ఉండగలుగుతారు.
3. బృందంలో లైక్ మైండెడ్ వ్యక్తుల్ని ఎన్నుకొండి. తీర్థయాత్రలు యువజంటకు నచ్చకపోవచ్చును. ఊటీ, కులూవంటివి వయసు మళ్లిన వారికి నచ్చకపోవచ్చు.
4. చూడాల్సిన ప్రదేశాల వివరాలు ఇంటర్నెట్ లేదా టూరిజం వారి వద్ద నుండి ముందుగానే సేకరించుకుని చుట్టుముట్టు ఉన్న ప్రదేశాలు కూడా చూడండి. ఆగ్రా వెళ్లాలనుకొన్నప్పుడు మధుర, బృందావన్‌లను కూడా చూసిరండి.
5. రైలు, బస్సు టిక్కెట్లు వగైరా ముందుగానే రిజర్వు చేసుకొండి. తిరుగు ప్రయాణానికి హోటలు, ధర్మశాల బస వివరములు ముందుగానే సేకరించి పెట్టుకొండి. బయల్దేరే ముందు వారితో ఫోను మాట్లాడి రిజర్వు చేసుకోండి
6. అక్కడ శీతోష్టస్థితులకు అనుకూలంగా దుస్తులు బ్లాంకెట్లు, పాదరక్షలు వగైరా వెంటతీసుకెళ్ళండి.
7. "తక్కువ లగేజి ఎక్కువ సౌఖ్యము". ఒక్కోచోట మీ సామానుకు మీరే కూలీలు.
8. వెళ్తున్న ప్రదేశాలను బట్టి వెంట కొన్ని బిస్కట్లు లాంటి ఆహార పదార్థాలు ఉంచుకోండి.
9. ప్రయాణాల్లో విసుగు రాకుండ ట్రాన్సిస్టర్ పేకముక్కలు చదరంగం వగైరా తీసుకెళ్ళండి.
10. తీసుకెళ్ళాల్సిన వస్తువుల వివరాల ముందుగానే ఎప్పుడు జ్ఞాపకం వస్తే అప్పుడు వ్రాసి పెట్టకొండి. బయల్దేరేముందు. అవన్నీ వెంట తీసుకెళ్తున్నారో లేదో నిర్థారించుకోండి.
11. భార్యాభర్తలు పిల్లలు బయలుదేరుతుంటే లగేజి ఎంత మంది మోయగలిగితే అన్నీ శాల్తీలు చేసి ఒక్కొక్కటి ఒకొక్కరి బాధ్యతగా నిర్ణయించండి.
12. ఏ వస్తువు ఏ పెట్టెలో ప్యాక్ చేస్తున్నారో గుర్తు పెట్టుకోండి. మందుల్లాంటి అత్యవసర వస్తువులను ఎప్పుడు ఒకే చోట ఉంచండి.
13. ఆరోగ్యస్థితిని బట్టి అత్యవసర మందులు విక్స్, అమృతాంజన్ వాంతులు విరోచనాలు వంటి వాటికి అవసరమైన టాబ్లెట్లను వెంట ఉంచుకోండి.
14. భోజనం, త్రాగేనీరు మీ ఆరోగ్యానికి సరిపడేట్లు చూసుకోండి. అపరిచితుల వద్దనుండి తినుబండారాలు ఏమి తీసుకోకండి. మర్యాద పూర్వకంగా తిరస్కరించండి.
15. ట్రెయిన్ దిగగానే బసకు చేరటానికి 2-3 ఆటోలు కాకుండా లగేజి మరియు వ్యక్తులందరూ ఒకే వాహనంలో ప్రయాణించేట్లు చూసుకోండి. గడబిడలో వ్యక్తులు, లగేజి తప్పిపోయే అవకాశం ఉంది.
16. బసలో గ్రూపు మొత్తానికి ప్రక్కప్రక్క రూంలు కేటాయించమని అడగండి. లిఫ్టు సౌకర్యం లేని చోట వయస్సుమళ్లిన వారికి గ్రౌండు ఫ్లోరులో రూంకావాలని అడగండి.
17. సమయపాలన ఎంతో ముఖ్యం. పది మంది ఉన్న గ్రూపులో ఏ ఒక్కరు ఆలస్యం చేసినా మిగతా వారికి అసౌకర్యమని గ్రహించండి.
18. ప్రయాణాల్లో సర్దుకు పోగలిగే మనస్తత్వం మరీ ముఖ్యం
19. మాటకారి, ఆ ప్రదేశపు భాష తెలిసిన వ్యక్తిని గ్రూపు లీడరుగా నిర్ణయించుకొని ఆ వ్యక్తి నిర్ణయానుసారం నడవండి.
20. ప్రయాణాలలో ఖర్చులు గ్రూపు లీడర్ లేదా ఏ ఒక్క వ్యక్తి మాత్రమే ఇచ్చేట్లుగా ఏర్పాటు చేసుకోండి. గడబిడలో ఒక్కోసారి ఆటోవాడు ఇద్దరి దగ్గరా వసూలు చేసే అవకాశం ఉంది.
21. కెమెరా, హేండీకాం లాంటివి వెంటతీసుకెళ్తే, ప్రదేశాల సందర్శన చిరస్మరణీయంగా ఉంటుంది. ఈ వస్తువులు త్రాగునీరు అత్యవసర మందులు ఎల్లప్పుడు మీ వద్దే ఓ షోల్డర్ బ్యాగులో ఉంచుకోండి
22. సెల్‌ఫోన్ సౌకర్యం లేనివారు 1-2 రోజులకోసారి ఇంటికి ఫోన్ చేస్తూ ఉండండి. మీ క్షేమ సమాచారాలు మీ వారికి, వారి క్షేమ సమాచారాలు మీకు తెలుస్తాయి.
23. ఇప్పుడు ప్రపంచంలో ఏ మూలన దొరికే ఏ వస్తువయినా ప్రసిద్ధ పట్టణాల్లో దొరుకుతున్నాయి. కనుక ఆయా ప్రదేశాల్లో అమ్మే సావనీరులు, ఫోటోలు, ప్రాస్యదం తప్పమరేమి కొనకపోవటం మంచిది. బరువైన పెద్ద వస్తువులు కొనాల్సివస్తే దుకాణందారు మీ ఇంటికి నేరుగా పంపగలిగే సౌకర్యం చూసుకొండి.
24. లంచ్, డిన్నరుల సమయంలో ఆ ప్రాంతపు వంటకాలేవో అడిగి తెలుసుకొని రుచి చూడండి. అదొక అనుభవం
25. వెంట ఒక నోట్ బుక్కును ఉంచుకొండి. క్రొత్త విషయాలను మీ ఆసక్తిని బట్టి వ్రాసుకోండి. ఇల్లు చేరాక మీ అనుభవాలను మీ బంధు మిత్రులకు వివరంగా చెప్పే అవకాశము ఉంటుంది.
26. విపత్కర పరిస్థితులను ఒక్కోసారి ఎదుర్కోవలసి ఉంటుంది. సాధ్యమైనంత నిబ్బరంతో ఉండండి. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ధైర్యంగా మిగతా వారికి స్థైర్యాన్ని ఇవ్వండి.

Regd. No. 5837 of 1998

# VYSPRO-INDIA

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **Srinivas Rao R** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao

కల్యాది 5109 శాలివాహనశకం 1930
చాంద్రమాన శ్రీ సర్వధారినామ సంవత్సర
ఆశ్వియుజ శుద్ధ విదియ బుధవారం మొదలు
కార్తీక శుద్ధ తదియ శుక్రవారం వరకు
హిజిరా 1429 షవ్వాల్ చ 1 మొదలు జిల్కాద్ చ 2 వరకు

# 2008
# అక్టోబర్ OCTOBER

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-52 | 5-41 | 15 | 5-55 | 5-38 |
| 7 | 5-54 | 5-43 | 22 | 5-58 | 5-32 |

**పండుగలు వ్రత విశేషాలు**

2 గాంధీజయంతి
ఐదుల్‌ఫితర్ (రంజాన్)
5 భానుషష్ఠి
6 సరస్వతీపూజ
7 దుర్గాష్టమి, కాళీఅష్టమి
8 మహానవమి, చండీహోమం
9 విజయదశమి, శమీపూజ
10 క్షీరాన్నభోజనం
చిత్రాకార్తె రా 1-12
17 చంద్రోదయోమావ్రతం
అట్లతద్దె
తులాసంక్రాంతి సా 6-19
విషువత్పుణ్యకాలం
24 స్వాతికార్తె ప 10-48
26 యమదీపం
27 మాసశివరాత్రి, నరక చతుర్దశి

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా. 4.30-6.0<br>యమ మ. 12.0-1.30<br>దు(48ని) సా 5.59 | | **5** ౧౨<br>షష్ఠి రా 7-49<br>జ్యేష్ఠ రా 7-30<br>వర్జ్యము లేదు | **12** ౧౯<br>త్రయోదశి రా 3-25<br>శతభిషం ఉ 6-36<br>వ మ 1-05 మొ 2-42 కు | **19** ౨౬<br>పంచమి మ 3-12<br>మృగశిర రా 11-16<br>వ ఉ 6-08 మొ 7-38 కు | **26** ౩<br>త్రయోదశి రా 2-17<br>ఉత్తరఫల్గుణి సా 4-34<br>వ రా 1-09 మొ 2-47 కు |
| **MON సోమ**<br>రాహు ఉ. 7.30-9.0<br>యమ ప. 10.30-12.0<br>దు. మ. 3.21, సా 4.55 | | **6** ౧౩<br>సప్తమి రా 9-54<br>మూల రా 10-06<br>వ రా 8-19 మొ 10-05 కు | **13** ౨౦<br>చతుర్దశి రా 2-41<br>పూర్వాభాద్ర ఉ 6-55<br>వ సా 4-27 మొ 6-03 కు | **20** ౨౭<br>షష్ఠి ప 12-50<br>ఆర్ద్ర రా 9-43<br>వ ఉ 7-09 మొ 8-39 కు | **27** ౪<br>చతుర్దశి రా 2-25<br>హస్త సా 5-06<br>వ రా 1-27 మొ 3-07 కు |
| **TUE మంగళ**<br>రాహు మ. 3.00-4.30<br>యమ ప. 9.00-10.30<br>దు. ప. 9.16, ప 10.29 | | **7** ౧౪<br>అష్టమి రా 11-51<br>పూర్వాషాఢ రా 12-33<br>వ ఉ 8-41 మొ 10-26 కు | **14** ౨౧<br>○ పూర్ణిమ రా 1-29<br>ఉత్తరాభాద్ర ఉ 6-45<br>వ సా 6-29 మొ 8-03 కు | **21** ౨౮<br>సప్తమి ప10-29 పునర్వసు రా8-04<br>వ ఉ 8-54 మొ 10-24 కు<br>వ రా 3-37 మొ 5-08 కు | **28** ౫<br>● అమావాస్య రా 3-03<br>చిత్ర సా 6-10<br>వ రా 12-07 మొ 1-49 కు |
| **WED బుధ**<br>రాహు ప. 12.00-1.30<br>యమ ఉ. 7.30-9.00<br>దు. మ. 12.06 | శకఆశ్వి **1** ౮<br>ఆశ్వియుజ శుక్ల విదియ మ1-16<br>చిత్ర ప 10-48<br>వ సా 4-47 మొ 6-29 కు | **8** ౧౫<br>నవమి రా 1-27<br>ఉత్తరాషాఢ రా 2-43<br>వ ప 9-16 మొ 11-0 కు | **15** ౨౨<br>కృష్ణపాడ్యమి రా11-56 రేవతి<br>ఉ 6-13 ఉపరి అశ్వని తె 4-56<br>వ రా 1-05 మొ 2-37 కు | **22** ౨౯<br>అష్టమి ఉ 8-19<br>పుష్యమి సా 6-43<br>వర్జ్యము లేదు | **29** ౬<br>కార్తీక శుద్ధ పాడ్యమి తె 4-14<br>స్వాతి రా 7-43<br>వ రా 1-46 మొ 3-30 కు |
| **THU గురు**<br>రాహు మ. 1.30-3.0<br>యమ ఉ. 6.00-7.30<br>దు. ప. 12.29, సా 5.21 | **2** ౯<br>తదియ మ 2-21<br>స్వాతి ప 12-27<br>వ సా 6-31 మొ 8-15 కు | **9** ౧౬<br>దశమి రా 2-42<br>శ్రవణం తె 4-29<br>వ ఉ 7-0 మొ 8-43 కు | **16** ౨౩<br>విదియ రా 10-01<br>భరణి తె 4-0<br>వ మ 2-10 మొ 3-43 కు | **23** ౩౦<br>నవమి ఉ 6-24 ఉపరి దశమి<br>తె4-19 ఆశ్లేష సా5-37<br>వ ఉ6-57మొ8-29 కు వ తె5-14మొ | **30** ౭<br>విదియ తె 5-47<br>విశాఖ రా 9-42<br>వ రా 2-04 మొ 3-49 కు |
| **FRI శుక్ర**<br>రాహు మ.10.30-12.0<br>యమ మ. 3.00-4.30<br>దు. ఉ. 8.21, మ 12.55 | **3** ౧౦<br>చవితి మ 3-52<br>విశాఖ మ 2-31<br>వ సా 6-54 మొ 8-39 కు | **10** ౧౭<br>ఏకాదశి రా 3-27<br>ధనిష్ఠ తె 5-47<br>వ ప 8-42 మొ 10-23 కు | **17** ౨౪<br>తదియ రా 7-54<br>కృత్తిక రా 2-32<br>వ మ 3-16 మొ 4-47 కు | శక కార్తీక **24** ౧<br>ఏకాదశి రా3-30 మఘ సా4-51<br>శేవ ఉ 6-47 కు<br>వ రా 12-44 మొ 2-19 కు | **31** ౮<br>తదియ పూర్తి<br>అనూరాధ రా 11-59<br>వర్జ్యము లేదు |
| **SAT శని**<br>రాహు ప. 9.00-10.30<br>యమ మ. 1.30-3.00<br>దు. ఉ. 6.25, ఉ 7-13 | **4** ౧౧<br>పంచమి సా 5-45<br>అనూరాధ సా 4-54<br>వ రా 11-06 మొ 12-52 కు | **11** ౧౮<br>ద్వాదశి రా 3-41<br>శతభిషం పూర్తి<br>వ మ 1-13 మొ 2-52 కు | **18** ౨౫<br>చవితి సా 5-36<br>రోహిణి రా 12-55<br>వ సా 5-28 మొ 6-58 కు | **25** ౨<br>ద్వాదశి రా 2-39<br>పూర్వఫల్గుణి సా 4-30<br>వ రా 11-43 మొ 1-19 కు | 28 దీపావళి పండుగ<br>భౌమామావాస్య పద్మకయోగం<br>29 గోపూజ, ఆకాశదీపం<br>30 చంద్రోదయము, భగినిహస్తభోజనం<br>31 త్రిలోచనగౌరీవ్రతం |

Designed & Printed by 98490 30308

*with best compliments from...*

# SURYACHAKRA POWER CORPORATION LIMITED

INDEPENDENT POWER PLANT AT:

BAMBOOFLAT & PORTBLAIR, SOUTH ANDAMAN

TEL: 03192 258711/258787

Regd. Office: Plot No. 1115, Road No. 54, Jubilee Hills, Hyderabad-33
Phones: 040 2355 0597/98, Fax: 040 2354 1339, Web: www.suryachakra.in, E-mail: admin@suryachakra.com

UVSPRO-INDIA

# తులసి

- సంకలనం: శ్రీమతి పాదర్తి జానకి
W/o. శ్రీ పాదర్తి రాజేశ్వరరావు

తులసి విష్ణువుకు ఎంతో ఇష్టమైనది. స్నానం చేయకుండా తులసి ఆకులను కోయకూడదు. అలా చేసేవారి పూజలు వ్యర్థమే. తులసీదళాలను కోసేటప్పుడు ఈ క్రింది శ్లోకాన్ని చెబుతూ, మూడుసార్లు చేతులతో చప్పట్లు కొట్టి, తులసి ఆకులను త్రుంచి నమస్కరించాలి.

మాతస్తులసి గోవింద హృదయానందకారిణి
నారాయణస్య పూజార్థం చినోమి త్వాం నమోస్తుతే

ఈ క్రింది శ్లోకాలను చెబుతూ కూడ తులసి ఆకులను త్రుంచవచ్చు.

తులస్య మృతజన్మాసి సదాత్వం కేశవప్రియే
కేశవార్థం లునామిత్వా వరదాభవ శోభనే
మోక్షైక హేతో ధరణి ప్రసూతే, విష్ణోస్సమస్త గురో:ప్రియతే
ఆరాధనార్థం పురోత్తమస్య, లునామి పత్రం తులసి క్షమస్వ
ప్రసీద మమ దేవేశి ప్రసీద హరివల్లభే
క్షీరోదమథనోద్భూతే తులసి త్వం ప్రసీదమే

అంటే, 'అమ్మా! తులసీమాతా!! నువ్వు అమృతం నుంచి పుట్టావు. కేశవునికి ప్రియురాలివి. అమ్మా! భగవంతుని పూజించడానికే దళాలను కోస్తున్నాను. నాకు వరాలియ్యవమ్మా. నారాయణుని సేవించడానికే నీ దళాలను గిల్లుతున్నాను. నీవు లేకపోతే కేశవుడు తృప్తిచెందడు. నువ్వు లేకపోతే పితృ, దేవ కార్యాలన్నీ నిష్ఫలములే. అందుకే నీ దళాలను కోస్తున్నాను. నాకు నువ్వు వరప్రదాయినివి కావాలి. దళాలను గిల్లేటప్పుడు నీకు బాధ కలుగుతుంది. జగన్మాతా నన్ను క్షమించు. నీకు నమస్కారం చేస్తున్నాను' అని అర్థం.

తులసిదళాల్ని కోసేటపుడు ఈ క్రింది శ్లోకం కూడా చేప్పుకోవచ్చు.

మొక్కలకు కూడా ప్రాణం ఉంటుంది. కనుక ఆకులు తుంచెటప్పుడు అవి కూడా బాధపడతాయి. అప్పుడు వాటికి నమస్కరించి స్తుతిస్తే సంతోషిస్తాయి. తులసిదళాలు కోసేటప్పుడు ఈ క్రింది శ్లోకం చెప్పాలి.

తులస్యమృత జన్మాసి సదాత్వం కేశవప్రియే
కేశవార్థంతు నామత్వాం వరదాభవ శోభనే
త్వమంగ సంభవై పత్రైః పూజయామి యధా హరిం
తథాకురు పవిత్రాంగం కలౌమలవినాశనీ.

పౌర్ణమి అమావాస్య, సంక్రమణం రోజులలో, శరీరానికి పూర్తిగా నూనె రాసుకుని స్నానం చేసే సమయానికి ముందు, అపరాహ్నం, రాత్రి, సంధ్యవేళలలో, జాతాశౌచ మృతాశౌచములలో, అపవిత్రంగా ఉన్న సమయాలలో, రాత్రి దుస్తులను విడువకుండా ఉన్నప్పుడు తులసిని కోయకూడదు.

ఆదివారం, మంగళవారం, గురువారం, ముఖ్యంగా శుక్రవారంనాడు ప్రతినిత్యం తులసితో అర్చన చేసేవాడైనప్పటికీ, తులసిని కోయరాదు. ద్వాదశినాడు, శ్రవణానక్షత్రంనాడు, పురుడు, అంటు ఉండే దినాలలో తులసిని కోయరాదు.

అయితే వైద్య అవసరాలకు తులసి ఆకులు అవసరమయ్యేవారు తులసిని విడిగా పూలమొక్కలతోపాటూ పెంచుకుని ఆ మొక్కల ఆకులను నిరభ్యంతరంగా తుంపుకోవచ్చు. విష్ణుపూజకు తులసిని, హోమం కొరకు సమిధలను, ఆవులకు గడ్డిని ఏ రోజైనప్పటికీ కోయవచ్చు.

తులసి విష్ణుప్రియురాలు కనుక, విష్ణుపూజా సమయమున తులసీదళాలను ఆయన తలపై కాకుండా, పాదాలచెంత మాత్రమే ఉంచాలి. వినాయకపూజకు తులసి పనికిరాదు. వినాయక చవితి రోజున మాత్రం తులసితో వినాయకుని పూజించవచ్చు.

అంతిమ సమయంలో ఏకాదశి వ్రతము, భగవద్గీత, గంగాజలం, తులసీ దళాలు, విష్ణుపాదోదకం, భగవన్నామం ముక్తిని కలిగిస్తాయని చెప్పబడింది.

తులసిని కోసేప్పుడు విడి ఆకులను, కొమ్మలను కోయరాదు. అంటే దళములుగా కోయాలి. దళాలను కోసేటప్పుడు మొక్క కదలకుండా రెండవ చేతితో దళములను కోసేచోట పట్టుకుని నిదానంగా కోయాలి. గోటితో గిల్లరాదు. చూపుడు వేలు చిటికెన వేలును వదలి, మిగిలిన మధ్యవేలు, ఉంగరపువేలు, బొటనవ్రేలును చేర్చి దళములను తుంచాలి. తుంచుతున్నప్పుడు తులసి ప్రార్థన తప్పక చేయాలి.

ఎవరి ఇంట్లో తులసిమొక్క ఉంటుందో, ఆ ఇల్లు నిత్యం కళకళలాడుతూ ఉంటుంది.

వైద్యపరంగా తులసి ఉపయోగాలు

అజీర్ణము

20 గ్రాముల అల్లపురసము, అంతే తులసిరసము కలిపి తేనెను కొద్దిగా చేర్చి తీసుకోంటే జీర్ణశక్తి వృద్ధి చెందుతుంది.

ఒకటీస్పూను తులసి, అంతే అల్లపురసము, దీనికి 1/2 స్పూను నిమ్మపండు రసము, 1/2 స్పూను పాత తేనె కలిపి (నీరు పోయకూడదు) భోజనానికి 15 నిమిషాల ముందుగా పుచ్చుకుంటే మంచి జీర్ణశక్తి లభిస్తుంది.

తులసిరసము ఒకటీస్పూను, కొద్దిగా పసుపు నీళ్ళు (పచ్చి పసుపు రసము మంచిది) కలిపి త్రాగితే జీర్ణశక్తిని పెంపొందిస్తుంది.

అతిసారము

తులసి, పుదీన, ఏలకులు, కలిపి సేవిస్తే అతిసార బేధులు నయమవుతాయి.

వనతులసి దళములను కషాయం కాచి నేతిలో కలిపి నేతితో వేయించిన వచ ఆకుల చూర్ణమును, రుచికి ఖండచక్కెర చేర్చుకొని సేవిస్తే అతిసారములు నిలిచిపోతాయి.

మూలవ్యాధి

తులసి చూర్ణము 10 గ్రా. వంతున ప్రతిదినం ప్రొద్దునా, సాయంత్రం వాడినమూలవ్యాధి నెమ్మదిస్తుంది.

తులసిదళములు 10 గ్రా. చూర్ణమును ప్రొద్దునా సాయంత్రం మజ్జిగతో సేవిస్తూ, మొలలకు తులసిరసమును అంటించుట, తులసిని బాగానూరిన గంధమును మొలలపై ఉంచి గోచీని ధరిస్తే మంచిగుణకారిగా నుండును.

మొలలు ఎక్కువగా బాధిస్తుంటే, వేడిగా ఉన్న పాలలోనికి ఒకటీస్పూను నెయ్యి వేసి బాగా కలిపి వేడివేడిగా త్రాగితే 15 నిమిషాలలో బాధ తగ్గుతుంది. మొలలున్న వ్యక్తి తప్పక భోజనానంతరము నిద్రలేచిన వెంటనే కుండలో నిల్వయున్న నీరు ఒకగ్లాసు త్రాగాలి. మలబద్ధకము లేకుండా చూసుకోవాలి.

తులసిదళములను ప్రతిదినం తినడంవల్ల, తులసి రసమును ప్రతిదినం త్రాగడంవల్ల మూలవ్యాధి బాధలు బాగా తగ్గుతాయి.

ఉబ్బసము

తులసి పువ్వుల (వెన్నులను)ను అల్లపురసముతో మర్దించి శనగగింజ పరిమాణము మాత్రలను తయారు చేయవలయును. పూటకొక మాత్ర చొప్పున మూడుపూటలూ మంచినీళ్ళతో సేవించితే దగ్గులు తగ్గిపోతాయి.

తులసి ఆకురసమునకు శొంఠి, తేనె, నీరుల్లి రసములను కలిపి సేవించితే శ్లేష్మమును హరించి, శ్వాస కాసలను పోగొడుతుంది.

తులసి, వాసక ఆకురసము సమభాగములు, పూటకు అరతులం వంతున రోజూ రెండు పూటలు తేనెతో సేవించితే అన్నిరకముల దగ్గులు హరించిపోతాయి.

ఉదరవ్యాధులు

తులసి రసము ఒకస్పూను, అంతే పరిమాణము అల్లపురసముతో కలిపి పొంగు కషాయముగా తయారించి సేవించితే కడుపునొప్పి వెంటనే శమిస్తుంది.

ప్రతిదినమూ 20 తులసి ఆకులను నమిలి మ్రింగితే కడుపునొప్పి తగ్గిపోతుంది. తులసి ఆకులరసంతో శొంఠిచూర్ణమునుచేర్చి ఉపయోగిస్తే కడుపునొప్పులు తగ్గుతాయి.

క్రిమి రోగము

కేవలము తాజా తులసిరసము ప్రతిదినం రెండుపూటలా సేవింపచేసిన క్రిములు పడిపోవును. దీనికి అల్లపురసము చేర్చి వేడి చేసి సేవిస్తే మంచి ఫలితముంటుంది.

తులసి రసమును కొద్దిగా వేడి చేసి మిరియాల చూర్ణమును కలిపి సేవిస్తే కడుపులోని క్రిములు పోతాయి.

చర్మవ్యాధులు

తులసిఆకులు, విత్తులు సమభాగములుగా కలిపి, నిమ్మపండు రసముతో మెత్తగా నూరి, శరీరమునకు పట్టిస్తే, గజ్జి, చిడుము, దురదలు తగ్గుతాయి.

తులసి, తమలపాకులు, ఎర్రకాచు, మిరియాలు, సున్నమును సమభాగములుగా కలిపి నూరి లేపనంగా చేస్తే, నాగసర్పి అను చర్మరోగము హరించిపోతుంది.

తులసి ఆకుల చూర్ణమును వస్త్రంతో జల్లించేసి, దానికి కొద్దిగా పట్టికచూర్ణము కలిపి నూరి, అప్పుడే తెగిన గాయములకు వాడితే, రక్తముకారుట వెంటనే ఆగి, గాయం మానుతుంది.

శరీరంపై పుండ్లులేచి, రక్తము, చీము కారుట, దుర్వాసన వచ్చుట, క్రిములు కనబడుట జరగవచ్చు. అటువంటి సమయాలలో తులసి, వేప, పసుపు కలిసి నీటిలోవేసి బాగా కాచి, భరించదగిన వేడిగాయున్న ఈ కషాయముతో వాటిని బాగుగా కడుగుట, కాపడము చేయుట వీటి మిశ్రమాన్ని వాటిపైవేసి కట్టు కడతే క్రిములు పడిపోవును. చీముకారుట ఆగిపోవును. పుండ్లు శుభ్రపడి చాలా త్వరగా నయమవుతాయి.

తులసి రసానికి సమంగా కొబ్బెరనూనెను కలిపి కలియపబెట్టి కాలిన పుండ్లకు పూస్తే నొప్పి వెంటనే తగ్గుతుంది. బొబ్బలు కూడ నయమవుతాయి.

* * * * * *

Regd. No. 5837 of 1998

# VYSPRO-INDIA

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **Srinivas Rao R** Chairman - Calendar Committee

**Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao**


కల్యాది 5109 శాలివాహనశకం 1930
చాంద్రమాన శ్రీ సర్వధారినామ సంవత్సర
కార్తీక శుద్ధ తదియ శనివారం మొదలు
మార్గశిర శుద్ధ తదియ ఆదివారం వరకు
హిజరా 1429 జిల్కాద్ చ 3 మొదలు జిల్హేజ్ చ 2 వరకు

# 2008
## నవంబర్ NOVEMBER

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 6-01 | 5-27 | 15 | 6-06 | 5-24 |
| 7 | 6-03 | 5-24 | 22 | 6-10 | 5-22 |

**పండుగలు వ్రత విశేషాలు**

1 ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నాగచతుర్థి, నాగులచవితి
5 సావిత్రికల్పాది
6 గోష్టాష్టమి విశాఖకార్తె సా 5-51
7 కృతయుగాది
8 ఆరోగ్యలక్ష్మీవ్రతం
9 బోధనైకాదశి భీష్మపంచకవ్రతం
10 యోగినీ ద్వాదశి చిల్కుద్వాదశి, క్షీరాబ్దిపూజ
11 వైకుంఠ చతుర్దశి తులస్యుద్వాసనం
12 జ్వాలాతోరణం, ధాత్రీపూజ
13 కార్తీక పౌర్ణమి గురునానక్ జయంతి
14 కృత్తికా దీపోత్సవం
15 చాతుర్మాస్య ద్వితీయ
16 వృశ్చిక సంక్రాంతి మ 3-42 హరిపదపుణ్యకాలం సంకష్టచతుర్థి
19 అనూరాధాకార్తె రా 10-45
23 శ్రీ పుట్టపర్తి సాయిబాబా జన్మదినం
25 యమదీపం
26 మాసశివరాత్రి
27 గురువారామావాస్య, పద్మకయోగం
29 చంద్రోదయము

| Day | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది** రాహు సా. 4.30-6.0 యమ మ. 12.0-1.30 దు(48ని) సా 5.59 | **30** తదియ రా 2-59 మూల ప 12-24 వ ప 10-37 మొ 12-23 కు వ రా 11-0 మొ 12-46 కు | **2** చవితి ప 9-49 మూల తె 5-11 వ రా 3-24 మొ 5-10 కు | **9** ఏకాదశి సా 5-36 పూర్వాభాద్ర మ 2-37 వ రా 12-12 మొ 1-48 కు | **16** చవితి రా 3-10 మృగశిర ఉ 7-24 ఉపరి ఆర్ద్ర తె 4-28 వ మ 1-56 మొ 3-25 కు | శక మార్గ **23** ఏకాదశి సా 4-55 హస్త రా 12-40 వ ఉ 8-47 మొ 10-24 కు |
| **MON సోమ** రాహు ఉ. 7.30-9.0 యమ ప. 10.30-12.0 దు. మ. 3.21, సా 4.55 | (పండుగలు వ్రత విశేషాలు) | **3** పంచమి ప 11-56 పూర్వాషాఢ పూర్తి వ మ 3-48 మొ 5-34 కు | **10** ద్వాదశి సా 4-51 ఉత్తరాభాద్ర మ 2-34 వ రా 2-19 మొ 3-53 కు | **17** పంచమి రా 12-51 పునర్వసు తె 4-10 వ సా 4-19 మొ 5-54 కు | **24** ద్వాదశి సా 5-08 చిత్ర రా 1-38 వ ప 9-0 మొ 10-39 కు |
| **TUE మంగళ** రాహు మ. 3.00-4.30 యమ ప. 9.00-10.30 దు. ప. 9.16, ప 10.29 | | **4** షష్ఠి మ 1-54 పూర్వాషాఢ ఉ 7-42 వ సా 4-26 మొ 6-11 కు | **11** త్రయోదశి మ 3-41 రేవతి మ 2-04 వర్జ్యము లేదు | **18** షష్ఠి రా 10-45 పుష్యమి రా 2-46 వ ప 11-43 మొ 1-14 కు | **25** త్రయోదశి సా 5-51 స్వాతి రా 3-06 వ ఉ 7-35 మొ 9-16 కు |
| **WED బుధ** రాహు ప. 12.00-1.30 యమ ఉ. 7.30-9.00 దు. మ. 12.06 | | **5** సప్తమి మ 3-34 ఉత్తరాషాఢ ప 9-57 వ మ 2-15 మొ 3-58 కు | **12** చతుర్దశి మ 2-09 అశ్వని మ 1-13 వ ప 9-22 మొ 10-55 కు వ రా 10-21 మొ 11-53 కు | **19** సప్తమి రా 8-51 ఆశ్లేష రా 1-36 వ మ 2-58 మొ 4-30 కు | **26** చతుర్దశి రా 7-04 విశాఖ తె 4-58 వ ప 9-08 మొ 10-51 కు |
| **THU గురు** రాహు మ. 1.30-3.0 యమ ఉ. 6.00-7.30 దు. ప. 12.29, సా 5.21 | | **6** అష్టమి సా 4-48 శ్రవణం ప 11-49 వ సా 4-03 మొ 5-44 కు | **13** ○ పూర్ణిమ ప 12-16 భరణి ప 11-57 వ రా 11-20 మొ 12-51 కు | **20** అష్టమి రా 7-15 మఘ రా 12-45 వ మ 1-11 మొ 2-44 కు | **27** ● అమావాస్య రా 8-42 అనూరాధ పూర్తి వ ప 9-21 మొ 11-06 కు |
| **FRI శుక్ర** రాహు మ. 10.30-12.0 యమ మ. 3.00-4.30 దు. ఉ. 8.21, మ 12.55 | | **7** నవమి సా 5-34 ధనిష్ఠ మ 1-14 వ రా 8-38 మొ 10-16 కు | **14** కృష్ణ పాడ్యమి ప 10-09 కృత్తిక ప 10-38 వ రా 1-35 మొ 3-05 కు | **21** నవమి సా 5-58 పూర్వఫల్గుణి రా 12-18 వ ఉ 8-37 మొ 10-12 కు | **28** మార్గశిర శుక్ల పాడ్యమి రా 10-41 అనూరాధ ఉ 7-15 వ మ 1-26 మొ 3-12 కు |
| **SAT శని** రాహు ప. 9.00-10.30 యమ మ. 1.30-3.00 దు. ఉ. 6.25, ఉ 7-13 | శకకార్తీక **1** కార్తీక శుద్ధ తదియ ఉ 7-42 జ్యేష్ఠ రా 2-34 వ ఉ 6-11 మొ 7-57 కు | **8** దశమి సా 5-49 శతభిషం మ 1-56 వ రా 8-30 మొ 10-08 కు | **15** విదియ ఉ7-52 ఉపరి తదియ రా 3-45 రోహిణి ప 9-03 వ మ 2-16 మొ 3-46 కు | **22** దశమి సా 5-14 ఉత్తరఫల్గుణి రా 12-15 వ ఉ 7-30 మొ 9-06 కు | **29** విదియ రా 12-50 జ్యేష్ఠ ప 9-46 వర్జ్యము లేదు |

Designed & Printed by 98490 30308


with best compliments from

# NCS Sugars Limited

405 & 406, Minar Apartments, Deccan Towers, Basheerbagh, Hyderabad-500 001.
Tel: 66666331, 66666335, Fax: 66825223, E-mail: ncsgrouphyd@yahoo.co.in
Factory: Latchayyapeta, Sitanagaram (M), Vizianagaram District, Bobbili - A.P.
Tel: 08944-254239, 254270, Fax: 08944-255216




UVSPRO-INDIA

జాగరణచేసినవారు, భోజనానికి ముందు పగటి పూట కాసేపు నిద్రిస్తే దోషాలుండవు, అలాంటప్పుడు పాషాణమైనా జీర్ణమవుతుంది. అజీర్ణకర పదార్థాలను సేవించినప్పటికీ జీర్ణమవుతాయి.

**19.** మంచి నిద్ర పుష్టి, బలం ఉత్సాహాలను కలిగిస్తుంది. మాదీ ఫల పత్ర చూర్ణాన్ని తేనెతో కలిపి సేవిస్తే సుఖనిద్ర ˘లుగుతుంది.

**20.** ఉషఃకాల జలపానం సూర్యోదయానికి ముందు లేక సూర్యోదయకాలంలో ఎనిమిది పుడిసెళ్ళ నీటిని తాగితే వ్యాధులు, ముసలితనం దరిచేరక మనిషి నూరు సంవత్సరాల పాటూ జీవిస్తాడని శాస్త్రం. సూర్యోదయానికి ముందు (రాత్రి నాలుగవ యామం అంటే తెల్లవారు మూడు గంటల తరువాత) జలపానం చేయడం వలన మొలలు, నడుము నొప్పి, జీర్ణాశయవ్యాధులు, వాపులు, ఊబ కాయం, మూత్ర వ్యాధులు, తలనొప్పి నేత్ర వ్యాధులు చెవికి సంబంధించిన వ్యాధులు తగ్గుతాయి.

మూత్ర వ్యాధులు, తలనొప్పి నేత్ర వ్యాధులు చెవికి సంబంధించిన వ్యాధులు తగ్గుతాయి.

ఆహార నియమాలు :

మానవులకు నిత్యం ఆకలి, దప్పి, నిద్ర మైధునము అనునాలుగు విధాలైన వాంఛలు కలుగుతుంటాయి. అందునా ఆకలిని ఆపడం వలన శరీరంలో నొప్పులు, అరుచి, శ్రమ, కునికి పాట్లు, చూపులో దౌర్బల్యం, బలక్షయం కలుగుతుంది. పరిశుద్ధమైన త్రేన్పులు, ఉత్సాహము, ఆయా కాలాలలో మలమూత్రాది వేగముల యొక్క సమ్యక్రవృత్తి, శరీరంలో తేలికదనం, ఆకలి, దప్పి కలిగితే ఆహారం జీర్ణమైనదని అర్థం.

భోజనానికి ముందు కాస్తంత ఉప్పు, అల్లమును కలిపి భుజించాలి. ఇది ఆకలిని పెంచడంతో పాటూ నాలుకను, గొంతును శుభ్రపరుస్తుంది. భోజనానికి ఉపక్రమించే ముందు తీపి పదార్థాలను భుజించాలి. భోజనానికి మధ్యలో ఆమ్ల (పులుపు) లవణ(ఉప్పు) రసములు గల పదార్థాలను, చివరగా కటు (కారం) తిక్త (చేదు), కషాయ (వగరు) రసములు గల పదార్థాలను తినాలి. ముందుగా దానిమ్మ వంటి ఫలాలను తినాలి. కానీ, అరటిపండు, దోసపండులను భోజనానికి ముందు తినకూడదు. తామర తూండ్లు, కలువకాడలు, ˘లువ దుంపలు, చెరకు మొదలైనవాటిని భోజనానికి ముందు తప్ప భోజనానంతరం తినరాదు. గురువైపిష్ణమయము (పిండితో తయారైనది) లైన పదార్థాములు, వేపుడు బియ్యం, అటుకులు మొదలైనవి భూజించిన తరువాత తినకూడదు. మితాహారం ఉత్తమం. ముందుగా గట్టి పదార్థాములను, నేతితో కూడిన వాటిని భుజించాలి. అనంతరం మృదువైన వాటిని, చివరగా మజ్జిగ మొదలగు ద్రవములను భుజిస్తే రోగాలు రాకుండా నిరోధించవచ్చు.

మరీ వేడిగా ఉండే అన్నం బలహాని కలిపిస్తుంది. బాగా చల్లబడిన అన్నం. జీర్ణం కాదు. మెత్తగా నీళ్ళవలె ఉడికిన అన్నం బడలికను కలిగిస్తుంది. మందాగ్ని (తక్కువ ఆకలి) గలవాళ్ళు మాత్రాగురు (హెచ్చుగా ఉపయోగపరచిన తేలికగా జీర్ణంకానిది, గురుగుణంగలది) స్వభావగురు (స్వభావముగా గురువైనవి) సంస్కారగురు (ఇతరమైన ద్రవ్యములతో గాని, మార్పుచేస్తే) ద్రవ్యములను భుజించకూడదు. మాత్రాగురువైన ద్రవ్యములు పెసలు మొదలుగునవి. మినుములు మొదలుగునవి స్వభావ గురుద్రవ్యములు. సంస్కారంచే గురుగుణముగలవి పిస్టాన్నము (పిండితో తయారైనవి) మొదలగునవి. ఆహారము ఆరు విధాలుగా విభజింపబడింది.

1. చూష్యం (జుర్రునవి, చెరకు, దానిమ్మ మొదలగునవి)
2. పేయం (త్రాగదగినవి పానక శర్కర ఉదకాలు)
3. లేహ్యం (నాకదగినవి, రసాలు)
4. భోజ్యం (అన్నం, పప్పు మొదలైనవి)
5. భక్ష్యం (లడ్డులు, పుండ్రములు)
6. చర్వ్యం (నమలదగినవి, శనగలు మొదలైనవి.)

అన్నాన్ని అధికంగా భుజిస్తే ఆలసట, కడుపు ఉబ్బరం, ఆంత్రకూజనం (పేగులు అరవడం) ఏర్పడుతుండగా, తక్కువగా భుజిస్తే కృశత్వం, బలహీనత కలుగుతాయి. భోజన సమయానికి ముందే భోజనం చేస్తే శిరశ్శూల, విషూచి, అలసక, విలంబికాది అజీర్ణ రోగాలు ఏర్పడతాయి. ఒక్కొక్కసారి వీటి వలన మరణం కూడా సంభవించవచ్చు.

భోజన సమయం కంటే ఆలస్యంగా భుజించేవారికి జఠరాగ్ని వాయువుచే మందగింపజేయబడి, అజీర్ణ రోగాలేర్పడతాయి. ఫలితంగా మరోసారి సరైన భోజనసమయానికి భోజనం చేయడం కుదరదు.

కుక్షి (పొట్ట) యొక్క రెండు భాగములను ఆహారంచేత, ఒక భాగం జలంచేత పూరించబడాలి. మిగిలిన ఒక భాగాన్ని వాయుసంచారం కోసం ఖాళీగా ఉంచాలి.

ముందుగా నాలుక అన్నరసము చేత తర్పణచేయబడినదై, ఆ తరువాత జలమును తాగకుండా ఉంటే అన్నం యొక్క రుచిని అంతగా గ్రహించలేరు. కాబట్టి మధ్యమధ్యలో నీటిని త్రాగుతుండాలి.

జలపానంతో శరీరం బరువు తగ్గించవచ్చు - పెంచవచ్చు :

ఎక్కువగా నీరు త్రాగుట వలనను, అసలు త్రాగకుండ నుండుట వలనను గూడ ఆహారము సరిగా పక్వము గానేరదు. అందువలన మనుజుడు అగ్నివృద్ధి (ఆకలిని పెంచుట) కొరకు మాటి మాటికి స్వల్పముగ నీరును త్రాగుచుండవలెను. భోజనమునకు
ముందుగా నీరు త్రాగిన యెడల ఆకలి తగ్గి శరీరం నన్న బడుతుంది. మధ్య యందుదక పానమును జేసిన ఆకలి పెరుగుతుంది. ఇది శ్రేష్ఠమైనది. భోజనమునకు చివర జల పానము చేసిన స్థౌల్యమును (శరీరం లావవుట), కఫమును జేయును. ఈ విషయం గురించి వాగ్భటుడు భోజనము యొక్క మధ్యయందు జలపానము చేసినవాడు సమ శరీరము కలవాడుగను, అంతమునందు నీరు త్రాగువాడు స్థూలుడుగను, మొదట నీరు త్రాగువాడు కృశుడుగను నుండునని చెప్పాడు. దప్పిక గలవాడు ఆహారమును భుజించరాదు. అట్లు చేసిన గుల్మరోగము సంభవించును. ఆకలిగలవాడు ఉదకపానము చేయరాదు.

ఆహారము యొక్క చివర పాలు త్రాగవలెను. పెరుగును ఉపయోగించరాదు. లవణ, ఆమ్ల, కటురసములు, ఉష్ణగుణములు గల ఏఏ విధాహకరమైన (మంటను కల్గించే) ఆహారములను భుజించునో ఆ విదాహకర దోషములను పోగొట్టుటకు మధుర రసమునే (తీపినే) ఆఖరున తీసుకొనవలెనని బ్రహ్మపురాణమున పేర్కొనబడింది.

భుజించిన వెనుక బాగా పుక్కిలింతలు మొదలగు వాటిచే నోటిని కడుగుకొని ఆచమనము చేయవలెను. భోజన సమయమునందు దంతములలో చిక్కుకొనిన అన్నము మొదలగు పదార్థాములను మెల్లగా బయటికి తీసి ముఖము శోధించుకొని ఆ తర్వాత ఆచమనము చేయవలెను. దంతములయందు చిక్కుకొనిన ఆహారాదులను వెలికి తీయని యెడల అది అందే చిక్కుకొని కుళ్ళి ముఖమునకు దుర్వాసన, పుప్పిపళ్ళు, మొదలగు వాటిని పుట్టించును.

ఆచమనము చేసి జలముతో కూడిన చేతులతో కండ్లను తుడుచుకోవాలి. భుజించి నిద్రపోవనివాడై ఆయాసము గల పనులను చేయక సుఖముగ కూర్చుండవలెను. భుజించిన వెంటనే నిద్ర పోయిన యెడల కఫము పిత్తముతో గూడి వృద్ధి పొందినదై ఆకలిని మందగింపజేయును.

తాంబూలసేవన

తాంబూలము నమలనప్పుడు మొదట వచ్చు రసము విషతుల్యముగనుండును. కనుక దానిని ఉమ్మివేయవలయును. రెండవసారి వచ్చు రసము, విరేచనము జేయును. మరియు కష్టముగా జీర్ణమగును. కాబట్టి దానిని గూడ ఉమ్మివేయవలెను. మూడవసారి నుంచి వచ్చు రసము మ్రింగిన యెడల అమృతముతో సమానమైనదై రసాయనముగనుండును. తాంబూలమును విరేచనములకు మందు తీసికొనినవాడును, ఆకలి గలవాడును, సేవించరాదు. తాంబూలమును హెచ్చుగా ఉపయోగించిన యెడల శరీరము, దృష్టి, కేశములు, దంతములు, అగ్ని, శ్రోత్రములు (చెవులు) వర్ణము, బలము ఇవన్నియు క్షీణించును. శోష, రక్తపిత్తము, వాతరక్తము, కలుగును. మరియు దంతములయందు బలము లేని వాడును, కంటివ్యాధులు గల వాడును. విషమూర్ఛ, మద, రోగములచే బాధపడు వాడును. క్షయ, రక్తపిత్త వ్యాధులు గలవారు తాంబూలమును సేవించరాదు. భుజించిన తర్వాత మెల్లగ నూరు అడుగులు నడువవలెను. దీని వలన అన్నము యొక్క ముద్ద బాగుగా విడిపోవును. (అనగా జీర్ణమగుటకు తగిన అవస్థను పొందును). మరియు, మెడ, మోకాలు కటి ప్రదేశములందు సుఖముగ నుండును. భుజించి కూర్చున్నవానికి కునికిపాట్లును, నిద్రలేకుండ పరున్నవానికి పుష్టియు, చంక్రమణము (నూరడుగులు మెల్లగ నడుచుట) జేసినవానికి ఆయుష్షు, పరుగిడువానికి మృత్యువు కలుగును.

వివిధ ఋతువులలో ఆహార నియమాలు : సూర్యుడు మేషాది రెండేసి రాశుల యందు సంచరించుటచే ఆరు ఋతువు లేర్పడుచున్నవి. ఈ ఋతువులందు వాత, పిత్త, కఫములు చయము (వృద్ధి), కోపము, శమము, అను మూడ వస్థలను చెందుచున్నవి. అటువంటి దోషాలను నియంత్రించడానికి వివిధ ఋతువులలో ఆహార నియమాలు పాటించాలి.

మనం నిత్యం తీసుకునే ఆహార పదార్థాలను ధాన్యాలు, పప్పులు, గింజలు, కాయగూరలు, పండ్లు, పాలు, పెరుగు, మజ్జిగ, వెన్న, నెయ్యి, మొ॥నవి మరియు మాంసాహారముగా వర్గీకరించవచ్చును. వీటిలో ఉండే పోషకాంశాలు శరీరానికి పుష్టిని, శక్తినిస్తూ రోగాలు రాకుండా కాపాడతాయి. మాంసకృత్తులు కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, జీవనీయ పదార్థాలు మరియు దాతువు లవణాలు అనే పోషకాంశాలు ప్రమాణాలలో కొద్ది తేడాలలో మనం భుజించే పదార్థాలలో ఉంటాయి.

ఇవన్నీ సరైన ప్రమాణాల్లో కలిసి ఉన్న ఆహారం అంటారు. మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు మరియు పిండి పదార్థాలను ముఖ్యమైన పదార్థాలుగా పరిగణించవచ్చు. ఎంతుచేతనంటే ఈ పదార్థాలు శరీరానికి కావల్సిన శక్తినిస్తాయి. విటమిన్లు, దాతు లవణాలు మాత్రం శక్తినివ్వలేవుగాని, ఆహార పరిణామ ప్రక్రియలలో అత్యంత కీలక పాత్ర నిర్వహిస్తాయి.

ఉదాహరణకు కాల్షియమనే దాతువు లవణం ఎముకలకు, దంతాలకు బలాన్నిస్తుంది. పాలకూర, తోటకూర, నువ్వులు వంటి పదార్థాలలో కాల్షియమ్‌తో పాటు ఆక్సలేటు అనే తత్వం ఉంటుంది. ఆక్సలేటు కాల్షియంతో కలిసి కాల్షియం ఆక్సలేటు అనే తత్వం ఉంటుంది. ఆక్సలేటు కాల్షియంతో కాల్షియం అక్సలేటుగా మారి కాల్షియంను శరీర కణాలకు అందకుండా అడ్డుపడుతుంది. మూత్ర పిండంలో రాళ్ళు గలవారు. వీటిని ఎక్కువగా సేవించరాదు. తమలపాకుతో సున్నం కలిపి తాంబూలం సేవించడమనే సంప్రదాయం భారతదేశంలో ఎక్కువగా వుంది. దీనివలన శరీరానికి తగినంత ప్రమాణంతో కాల్షియం లభిస్తుంది. కాబట్టి తాంబూలసేవన మంచి అలవాటుగా గ్రహించాలి.

ఐరన్ (ఇనుము ధాతువు) రక్తం తయారిలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఆకు కూరల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. 50 గ్రా ఆకు కూరతో చేసిన కూరను సేవిస్తే శరీరానికి కావాల్సిన ఐరన్ లభిస్తుంది. చిరుధాన్యాలైన సజ్జలు, రాగులలో కూడా ఐరన్ ఉంది.

ధాన్యాల్లో వరి, గోధుమ, జొన్నలు, సజ్జలు, రాగులు ఎక్కువ శాతం మంది ఆహారంగా సేవిస్తున్నారు. వీటిలో ఎక్కువ శాతం పిండి పదార్థాలు, 6-12% మాంస కృత్తులు, ధాన్యపు పై పొరల్లో బి విటమిన్లు, కొన్ని చిరు ధాన్యాల్లో ధాతులవణాలు ఉంటాయి. బాగా పాలిషు చేసిన వరిలో విటమిన్లు శాతం తక్కువగా ఉంటుంది.

పప్పుల్లో ఎక్కువ మాంసకృత్తులుంటాయి. విటమిన్లు తక్కువగా ఉంటాయి. కాని మొలకెత్తిన పప్పు ధాన్యాల్లో విటమిన్ సి ఎక్కువగా లభ్యమవుతుంది. నూనె గింజల్లో మాంస కృత్తులతో బాటు, నూనె పదార్థం మరియు విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. వేరుశనగలో బి 1 మరియు బి 6 విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. ఆకుకూరల్లో పాలకూర, తోట కూర, మెంతికూర, చుక్కకూర, బచ్చలి పుదీనా, మునగకూర, పొన్నగంటి వంటివి ఎక్కువగా వాడతారు. వీటిలో కాల్షియం, ఐరన్, కారోటిన్ (విటమిన్ 'ఎ' తత్వం) విటమిన్ 'సి' మరియు మిగిలిన 'బి' కాంప్లెక్స్ విటమిన్లు ఎక్కువగా ఉంటాయి. దుంప కూరల్లో క్యారెట్, పచ్చటి కందల్లో కారోటిన్ ఎక్కువగా ఉంటుంది. బంగాళదుంపలో విటమిన్ 'సి' ఎక్కువ శాతం ఉంటుంది.

పండ్లలో కూడా విటమిన్ 'సి' మరియు కారోటిన్ ఉంటాయి.

ఎండు ద్రాక్ష, ఖర్జూరాల్లో ఐరన్ ఉంటుంది. ఆకు కూరలు ఎక్కువగా తింటే పండ్లు తినవల్సిన ఆవశ్యకత తగ్గుతుంది.

పసుపు, చింత పండుల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఆయుర్వేద శాస్త్ర ప్రకారం మనం భుజించితే చాలా రకాలైన అనారోగ్యాల నుంచి బయట పడవచ్చు.

# VYSPRO-INDIA

Regd. No. 5837 of 1998

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **Srinivas Rao R** Chairman - Calendar Committee

**Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao**

కల్యాది 5109 శాలివాహనశకం 1930
చాంద్రమాన శ్రీ సర్వధారినామ సంవత్సర
మార్గశిర శుద్ధ చవితి సోమవారం మొదలు
పుష్య శుద్ధ చవితి బుధవారం వరకు
హిజిరా 1429 & 1430 జిల్హేజ్ చ 3 మొదలు మొహరం చ 3 వరకు

# 2008
## డిసెంబర్ DECEMBER

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 6-14 | 5-25 | 15 | 6-23 | 5-28 |
| 7 | 6-19 | 5-26 | 22 | 6-27 | 5-33 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా. 4.30-6.0<br>యమ మ. 12.0-1.30<br>దు(48ని) సా 5.59 | **పండుగలు వ్రత విశేషాలు**<br>1 వరచతుర్థి<br>2 జ్యేష్ఠాకార్తె రా 1-51<br>3 నాగపంచమి<br>4 సుబ్రహ్మణ్యషష్ఠి, స్కందషష్ఠి | **7** ౧౫<br>నవమి ఉ 8-38<br>ఉత్తరాభాద్ర రా 10-27<br>వ ఉ 8-01 మొ 9-37 కు | **14** ౨౨<br>విదియ సా 6-15<br>ఆర్ద్ర మ 1-59<br>వ రా 1-11 మొ 2-41 కు | **21** ౨౯<br>నవమి ఉ 8-20<br>హస్త ఉ 8-25<br>వ సా 4-41 మొ 6-20 కు | **28** ౬<br>పుష్య శుక్ల పాడ్యమి సా 6-38<br>పూర్వాషాఢ రా 10-12<br>శేవ ఉ 8-06 కు |
| **MON సోమ**<br>రాహు ఉ. 7.30-9.0<br>యమ ప. 10.30-12.0<br>దు. మ. 3.21, సా 4.55 | **1** ౯<br>మార్గశిర శుక్ల చవితి తె 4-56<br>పూర్వాషాఢ మ 2-56<br>వ రా 11-42 మొ 1-27 కు | **8** ౧౬<br>దశమి ఉ 7-55<br>రేవతి రా 10-05<br>వ ప 10-17 మొ 11-52 కు | **15** ౨౩<br>తదియ సా 4-0<br>పునర్వసు ప 12-23<br>వ రా 7-54 మొ 9-25 కు | **22** ౩౦<br>దశమి ఉ 8-36<br>చిత్ర ప 9-16<br>వ మ 3-10 మొ 4-51 కు | **29** ౭<br>విదియ రా8-36 ఉత్తరాషాఢ రా12-37<br>వ ఉ 7-01 మొ 8-46 కు<br>వ తె 4-57 మొ |
| **TUE మంగళ**<br>రాహు మ. 3.00-4.30<br>యమ ప. 9.00-10.30<br>దు. ప. 9.16, ప 10.29 | శకమార్గ **2** ౧౦<br>పంచమి పూర్తి<br>ఉత్తరాషాఢ సా 5-17<br>వ రా 9-36 మొ 11-20 కు | **9** ౧౭<br>ఏకాదశి ఉ 6-43 ఉపరి ద్వాదశి తె 4-48 అశ్విని రా 9-18<br>వ సా 5-26 మొ 6-59 కు | **16** ౨౪<br>చవితి మ 1-54<br>పుష్యమి ప 10-56<br>వ రా 11-05 మొ 12-36 కు | శక పుష్య **23** ౧<br>ఏకాదశి ప 9-22<br>స్వాతి ప 10-35<br>వ సా 4-35 మొ 6-18 కు | **30** ౮<br>తదియ రా 10-17<br>శ్రవణం రా 2-41<br>శేవ ఉ 6-41 కు |
| **WED బుధ**<br>రాహు ప. 12.00-1.30<br>యమ ఉ. 7.30-9.00<br>దు. మ. 12.06 | **3** ౧౧<br>పంచమి ఉ 6-38<br>శ్రవణం రా 7-14<br>వ రా 11-29 మొ 1-11 కు | **10** ౧౮<br>త్రయోదశి రా 3-19<br>భరణి రా 8-13<br>వ ఉ 6-29 మొ 8-01 కు | **17** ౨౫<br>పంచమి ప 12-02<br>ఆశ్లేష ప 9-42<br>వ రా 9-15 మొ 10-48 కు | **24** ౨<br>ద్వాదశి ప 10-40<br>విశాఖ ప 12-23<br>వ సా 4-44 మొ 6-28 కు | **31** ౯<br>చవితి రా 11-30<br>ధనిష్ఠ తె 4-24<br>వ ఉ 6-58 మొ 8-40 కు |
| **THU గురు**<br>రాహు మ. 1.30-3.0<br>యమ ఉ. 6.00-7.30<br>దు. ప. 12.29, సా 5.21 | **4** ౧౨<br>షష్ఠి ఉ 7-54<br>ధనిష్ఠ రా 8-47<br>వ తె 4-17 మొ 5-57 కు | **11** ౧౯<br>చతుర్దశి రా 1-12<br>కృత్తిక సా 6-51<br>వ ఉ 7-32 మొ 9-03 కు | **18** ౨౬<br>షష్ఠి ప 10-30<br>మఘ ఉ 8-48<br>వ సా 4-37 మొ 6-11 కు | **25** ౩<br>త్రయోదశి ప 12-21<br>అనూరాధ మ 2-35<br>వ రా 8-45 మొ 10-30 కు | 5 మిత్రసప్తమి, నందాసప్తమి<br>7 ప్రళయకల్పాది, నందినీనవమి<br>9 యీద్‌జుహా (బక్రీద్) మత్స్యద్వాదశి, ఖండద్వాదశి<br>10 హనుమద్వ్రతం తుంగానదీ పుష్కరం ప్రారంభం<br>11 పాషాణ చతుర్దశి<br>12 దత్తాత్రేయ జయంతి<br>14 త్రిసోప్తకాః<br>15 ధనుస్సంక్రాంతి రా 3-34 షడశీతిపుణ్యకాలం ధనుర్మాసారంభం<br>19 కాలభైరవాష్టమి<br>24 క్రిష్టమస్ ఈవ్<br>25 మాసశివరాత్రి, క్రిష్టమస్<br>26 బాక్సింగ్ డే<br>28 పూర్వాషాఢకార్తె తె 4-26<br>30 శ్రీ రమణమహర్షి జయంతి |
| **FRI శుక్ర**<br>రాహు మ. 10.30-12.0<br>యమ మ. 3.00-4.30<br>దు. ఉ. 8.21, మ 12.55 | **5** ౧౩<br>సప్తమి ఉ 8-39<br>శతభిషం రా 9-51<br>వ తె 4-23 మొ 6-01 కు | ○ **12** ౨౦<br>పూర్ణిమ రా10-56 రోహిణి సా5-18<br>వ ప 9-49 మొ 11-19 కు<br>వ రా 10-31 మొ 12-01 కు | **19** ౨౭<br>సప్తమి ప 9-19<br>పూర్వఫల్గుణి ఉ 8-13<br>వ మ 3-23 మొ 4-59 కు | **26** ౪<br>చతుర్దశి మ 2-20<br>జ్యేష్ఠ సా 5-03<br>వర్జ్యము లేదు | |
| **SAT శని**<br>రాహు ప. 9.00-10.30<br>యమ మ. 1.30-3.00<br>దు. ఉ. 6.25, ఉ 7-13 | **6** ౧౪<br>అష్టమి ఉ 8-54<br>పూర్వాభాద్ర రా 10-24<br>వర్జ్యము లేదు | **13** ౨౧<br>కృష్ణ పాడ్యమి రా 8-36<br>మృగశిర మ 3-38<br>వ రా 11-28 మొ 12-58 కు | **20** ౨౮<br>అష్టమి ఉ 8-36<br>ఉత్తరఫల్గుణి ఉ 8-06<br>వ సా 4-36 మొ 6-13 కు | ● **27** ౫<br>అమావాస్య సా 4-29 మూల రా 7-47<br>వ సా 6-0 మొ 7-46 కు<br>వ తె 6-21 మొ | |

Designed & Printed by 98490 30308


*with best compliments from...*

# SUMAC PHARMA PVT. LTD

ANTZ, MACFER, ACYF, NEXMAC, FASTCET, DASE, ZEROBACT
LEAMC, TRIDOL-P, FOLMAC, PROTOBACT

5-35/175, Prasanthi Nagar, Kukatpally, Hyderabad-72, Tel: 040 2307 7107 / (fax) 2307 6037,
Factory: 2307 8302, e-Mail: sumacpharma@rediffmail.com, www.sumacpharma.com

UVSPRO-INDIA

# ఆయుర్వేదం

## ఆరోగ్య రక్షణ ఆహార నియమాలు

సంకలనం సి. ఎ. గెల్లి దయాకర్ B.Com, FCA

మానవ శరీరం ఆహారం వలన జనిస్తుంది. ఆ శరీరానికి వచ్చే వ్యాధులు అపథ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం వలన వస్తుంటాయి. సుఖం (ఆరోగ్యం), దుఃఖం (అనారోగ్యం) అనేవి హితాహారము, అహితాహారము తీసుకోవడం వల్ల ఏర్పడే పరిణామాలే అని ఆయుర్వేద శాస్త్రజ్ఞుడు చరకుడు పేర్కొన్నాడు. ఆహారం లేకుండా స్త్రీ పురుషులలో ఆర్తవము, శుక్రములు సక్రమంగా ఉత్పత్తి కాజాలవు. అవి రెండూ కలసిన తరువాత ఏర్పడిన గర్భం, తల్లి ఆహారం ద్వారా పోషింపబడి శిశువుగా మారుతుంది. మాతృగర్భం నుండి శిశువు బయటపడిన తరువాత, ఆహారం ఇవ్వకపోతే, ఆ శిశువులో ఎదుగుదలే ఉండదు.

ఆధునిక వైద్య శాస్త్రవేత్తలు వైరస్, బాక్టీరియా వంటి సూక్ష్మక్రిములే అధికశాతం వ్యాధులకు కారణమని పేర్కొన్నారు. కానీ, ఆయుర్వేద శాస్త్రంలో ఎక్కువ శాతం వ్యాధులు, సరిపడని ఆహారం తీసుకోవడం వలన ఏర్పడతాయని పేర్కొన్నారు. సాధారణంగా పీల్చే గాలి ద్వారానో, త్రాగే నీటి ద్వారానో, పరస్పర స్పర్శ ద్వారానో సూక్ష్మక్రిములు శరీరంలోకి ప్రవేశిస్తాయి. అలా ప్రవేశించిన సూక్ష్మక్రిములు ప్రతి వ్యక్తిలో రోగలక్షణాలను కలుగజేయవు. వ్యక్తి యొక్క రోగనిరోధక శక్తి సరిగా ఉంటే, సూక్ష్మక్రిములు ఏమీ చేయలేవు. ఆహార నియమాలనుసక్రమంగా పాటిస్తూ, తగిన ఆహారాన్ని తీసుకుంటూంటే శరీరమనే క్షేత్రం రోగాల బారిన పడకుండా పరిరక్షింపబడుతుంది.

ఈ నేపథ్యంలోనే ఆరోగ్యవంతునికి రోగాలు రాకుండా కాపాడటానికి, రోగాలబారిన పడినవారిని, ఆ రోగం నుంచి విముక్తం చేయడానికి ఆయుర్వేద శాస్త్రం రూపొందించబడింది. ఆయు: షవేదము వ ఆయుర్వేదము. అంటే ఆయువును గురించి తెలియజేసే శాస్త్రం ఆయుర్వేదమని అర్థం. ఆయుర్వేదం ఋగ్వేదానికి ఉపవేదమని వ్యాసమహర్షి తన చరణవ్యూహంలో స్పష్టీకరించాడు. సుశ్రుతాచార్యుడు అథర్వవేదానికి ఉపవేదంగా పేర్కొన్నాడు.

శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు గానీ, వ్యాధులు రావడానికి గానీ త్రిదోషాలు కారణమని ఆయుర్వేదం గుర్తించింది. వాతము, పిత్తము, కఫములనేవే త్రిదోషాలు. ఈ మూడూ దోషాలు సమానంగా ఉన్నంతవరకు శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. ఈ మూడు దోషాలలో ఏర్పడే ఎక్కువ తక్కువ వలన వ్యాధులు ఏర్పడతాయి. అదే విధంగా మనిషి యొక్క ఆరోగ్యం అతని జఠరాగ్ని క్రియపై ఆధారపడి ఉంటుంది. జఠరమంటే పొట్ట. పొట్టలో ఉండే అగ్ని వంటి పదార్థాన్నే జఠరాగ్ని అనంటారు. ఆకలిని కలిగించడం, తిన్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణమయ్యేట్లు చేయడం జఠరాగ్ని యొక్క ముఖ్య విధులు. చాలా వ్యాధులకు మూలకారణం జఠరాగ్ని సరిగా పని చేయక పోవడమేనన్నది ఆయుర్వేద సారాంశం. అలాంటి జఠరాగ్ని త్రిదోషాలపై ఆధారపడి పని చేస్తుంటుంది. వాతదోషం ఎక్కువ ప్రమాణంలో ఉంటే, అది విషమాగ్ని (తిన్న ఆహారం ఒక్కొక్క సారి జీర్ణమవుతుంది. ఒక్కొక్కసారి జీర్ణం కాదు) పిత్త దోషం ప్రకోపిస్తే, అది తీక్షణాగ్ని (తినిన వెంటనే మరలా ఆకలేసి, ఆహారం తీసుకోవలసి రావడం) కఫం అధిక ప్రమాణంలో ఉంటే, అది మందాగ్ని (ఆకలి మందగించడం). కాబట్టి వాత, పిత్త, కఫాలు మూడూ, వాటి వాటి నిర్దేశిత ప్రమాణాలలో ఉంటే జఠరాగ్ని సక్రమంగా పని చేస్తుంది. అప్పుడే శరీరంలో సమాగ్ని సంస్థ నెలకొని ఉంటుంది.

తగిన సమయంలో ఆకలి వేసినపుడు తీసుకున్న ఆహారం సక్రమంగా జీర్ణమై, శరీరానికి బలం చేకూర్చి వ్యాధుల నుండి కాపాడుతుంది. శరీర ఆరోగ్య పరిరక్షణలో రసము - రక్తము - మాంసము - మేదస్సు (కొవ్వు) - అస్థి (ఎముకలు) - మజ్జ (మూలగు) - శుక్రము అనే ఏడు ధాతువులు ప్రధాన పాత్రను పోషిస్తాయి. ఈ దాతువులలో మాంసం, మేదస్సులు శరీరానికి బరువును కలిగించగా ఎముకలలో ఉండే మూలగు రక్త ధాతుకణాలను ఉత్పత్తి చేయడంలో సహాయకారిగా ఉంటుంది. శుక్ర ధాతువు సంతానోత్పత్తికి దోహదపడుతుంది. ప్రాణికోటి జీవనం రక్త దాతువుపై ఆధారపడి ఉంటుంది. రస ధాతువు శక్తినిస్తుంది. ఈ ధాతువులన్నీ సమ ప్రమాణంలో ఉన్నప్పుడే శరీర ఆరోగ్యం సక్రమంగా ఉంటుంది. వీటి ప్రమాణాల్లో హెచ్చుతగ్గులు ఏర్పడినపుడు వ్యాధులేర్పడతాయి. ధాతువుల ప్రమాణాలు, వాటి పని తీరు కూడ త్రిదోషాలపైనే ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యరక్షణలో మరియొక అంశము పురీషము. మూత్రము, స్వేదము అనే మూడు మలముల సవ్యమైన క్రియలు, ఈ మూడు మలములు ప్రతి నిత్యం శరీరం నుండి విసర్జింపబడితేనే, శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది. ఆహారం నుండి ఉత్పన్నమయ్యే ఈ మలముల నిష్క్రమణదోషాలపైనే ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారము (వ్యాయామం, రాత్రి జాగరణ) శరీరంలోని దోషాల ప్రమాణాలను నియంత్రించి ఆరోగ్య, అనారోగ్య స్థితులను కలుగజేస్తుంటాయి. ఆహార పదార్థాలు మధుర (తీపి), ఆమ్ల (పులుపు), లవణ(ఉప్పు), తిక్త (చేదు), కటు (కారం), కషాయ (వగరు) అనే ఆరు రుచులను కలిగి ఉంటాయి. తీపి, పులుపు, ఉప్పు రుచులు గల ఆహార పదార్థాలు, పెరిగిన వాతాన్ని తగ్గిస్తాయి. మిగిలిన మూడురుచులు వాతాన్ని పెంచి వాత వ్యాధులను ˘లుగజేస్తాయి.

కారం - పులుపు - ఉప్పు రుచులు గల పదార్థాలు పిత్తాన్ని పెంచుతాయి. మిగిలిన మూడు రుచులు పెరిగిన పిత్తాన్ని తగ్గిస్తాయి. కారం, చేదు, వగరు రుచులు గల పదార్థాలు కఫాన్ని తగ్గిస్తే, మిగిలిన మూడు రసాలు కఫాన్ని పెంచుతాయి. వ్యాధులకు ముఖ్య కారణం దోషాలైతే, ఆ దోషాలను నియంత్రించేది మనం తీసుకునే ఆహారమే. అందుకే ఆయుర్వేదంలో మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అనేక ఆరోగ్య నియమాలు తెలుపబడ్డాయి.

ఆయుర్వేద శాస్త్రాన్ననుసరించి, వాత పిత్త - కఫమనేవి త్రిదోషములు. రస-రక్త-మాంస-మేదస్సు-అస్థి-మజ్జ-శుక్రం అనేవి సప్తదాతువులు. స్వేద-మూత్ర- పురీషములను మలములు సమావస్థలో ఉండి, ఇంద్రియములు (శ్రోత్ర-త్వక్-జిహ్వా-చక్షు-ఘ్రాణఅనేవి జ్ఞానేంద్రియాలు. వాక్-పాణి-పాద-పాయు- ఉవస్థ అనేవి. పంచ కర్మేంద్రియాలు) మనస్సు నిర్మలంగా ఉన్న వ్యక్తినే ఆరోగ్య వంతునిగా పరిగణించాల్సి ఉంటుంది. అంటే ఆరోగ్యవంతునిగా చెప్పబడాలంటే శారీరక ఆరోగ్యమే కాక మానసిక ఆరోగ్యం కూడ చక్కగా ఉండాలని అర్థం.

సంపూర్ణ ఆరోగ్యానికై ఆయుర్వేదం ఈ క్రింది నియమాలను చెప్పింది.

1. ప్రతిరోజూ బ్రాహ్మీ ముహూర్తంలో నిద్రలేవాలి (అంటే సూర్యోదయానికి సమారు ఒకటిన్నర గంట ముందు)

2. ప్రాత కాలాన్నే మలమూత్రాదులను విసర్జించాలి. మలమూత్రాదుల విసర్జన సమయంలో వాటి వేగాన్ని నియంత్రించే పనులను చేయకూడదు. అదే విధంగా బలవంతంగా మలమూత్రాలను విసర్జించకూడదు.

3. కామక్రోధ, భయ క్రోధాలనే మనోవేగాలను నిగ్రహించాలి.

4. పళ్ళు తోముకునేందుకు పన్నెండు అంగుళాల పొడవు, చిటికెడు వేలంత లావు కలిగిన ముఖం పుల్లను ఉపయోగించాలి. వేప, చంద్ర, ఇప్ప, మద్ది, మామిడి, మారేడు, సంపంగి, దిరిసెన, ఉత్తరేణి, దానిమ్మ, కొడిశపాల జాజి, మందార చెట్ల లేత కొమ్మలను ముఖం పుల్లలుగా వాడ వచ్చు. నోటిలో పుండ్లు, పెదవి, నాలుక వ్యాధులు, చెవిపోటు వంటి వ్యాధులున్నప్పుడు మాత్రం ఈ ముఖం పుల్లలను వాడకూడదు. అలాంటి సమయాలలో త్రి˘టు చూర్ణం (శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు)తో తేసె కలిపిగాని, సైంధవలవణచూర్ణంలో నూనెను కలిపి గాని పళ్ళు తోముకునేందుకు ఉపయోగించవచ్చు. పది అంగుళాల పొడవు కలిగినపలుచని బద్దతో నాలుకను గీచుకోవాలి.

5. పళ్లు తోమిన తరువాత చల్లని లేక వేడి నీటితో పుక్కిలించాలి. దీనినే గండూషం అనంటారు.

6. ముఖం కడుకున్న తరువాత ఆవనూనె లేక నువ్వుల నూనెను ముక్కు రంధ్రాలలో రెండు రెండు చుక్కలను వేసుకుని గట్టిగా పీల్చాలి. దీనినే నస్యకర్మ అనంటారు. నిత్యం ఈ ప్రకారంగా చేస్తే మధురమైన కంఠధ్వని ఏర్పడటమేకాక ముఖంపై మచ్చలు కూడ రావు.

7. ప్రతిరోజూ కళ్ళకు సౌవీ రాంజనమును కాటుకగా పెట్టుకుంటే మంచి దృష్టి కలుగుతుంది. తలకు స్నానం చేసినవారు మాత్రం కళ్ళకు కాటుక పెట్టుకోరాదు. కానీ, ప్రస్తుతం చాలామంది తలంటురోజున కాటుకను పెట్టుకుంటున్నారు.

8. ముక్కులోని వెంట్రుకలను బలవంతంగా లాగకూడదు. అందువలన నేత్రదృష్టికి నష్టం వాటిల్లవచ్చు.

9. ప్రతిరోజూ వ్యాయామాన్ని చేయడం వల్ల శరీరం తేలిగ్గా ఉంటుంది. ఫలితంగా ఆకలి పెరుగుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాయామం చేసేవారికి ముసలితనం కూడ అంత త్వరగా రాదు.

10. వ్యాయామం చేసిన తరువాత శరీరానికి నూనె రాసుకుని మర్దన చేయాలి. దీనినే అభ్యం గనమంటారు. తల, చెవులు, పాదాలకు ఎక్కువగా నూనె రాసుకోవడం మంచిది. ఆవనూనె, గంధపు చెక్కల నుండి తీసిన సుగంధతైలాలు, నువ్వులనూనె అభ్యంగానికి మంచివి. కాళ్ళకు నూనె రాస్తే దృష్టి నిర్మలంగా ఉండి కాళ్ళ పగుళ్ళు, తిమ్మిర్లు రాకుండా చేస్తుంది. మంచి నిద్రపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు. రోజూ అరిపాదాలకు నూనెను బాగా మర్దన చేసి, ఒక పళ్ళెంలో వేడి నీళ్ళను పోసి, అందులో కొద్దిసేపు పాదాలను ఉంచాలి. ఇలా కొన్ని రోజులు చేస్తే ఫలితముంటుంది. ఒంటికి పట్టించిన నూనె లేదా ఔషధాలు చర్మంపైనే ఉండిపోతాయా? లేక శరీరంలోని అవయవాల్లోకి ప్రవేశిస్తాయా? అన్న ప్రశ్నకు, చర్మంలోని రోమకూపాలు, సిరలు, ధమనుల ధ్వారా ఔషధాలు రక్తాది దాతువులలోనికి ప్రవేశించి, శరీరానికి బలాన్ని, తృప్తిని కలిగిస్తాయని ఆయుర్వేదం జవాబిస్తోంది.

పక్షవాతం, కీళ్ళనొప్పులువంటి వ్యాధులకు వివిధ ఔషధాలతో తయారుచేయబడిన నూనెలను రాస్తుండటాన్ని గమనించవచ్చు.

11. అభ్యంగనం తరువాత సున్నిపిండి, పెసరపిండి లేదా మూలికలతో తయారు చేయబడిన త్రిఫలా, పసుపు కలిపిన చూర్ణాలతో శరీరానికి నలుగు (ఉద్వర్తనం) పెట్టాలి. ఇందువలన కొవ్వు కరిగి, చర్మం కాంతివంతంగా తయారవుతుంది. అదేవిధంగా ముఖలేపం వలన మొటిమలు, మచ్చలు తగ్గి, ముఖచర్మం మృదువుగా తామరపువ్వులా తయారవుతుంది. వేప, తులసి, రక్తచందనం, కచ్చూరాలు, మంజిష్టా, ఉసిరిక వంటి ద్రవ్యాలతో చేసిన చూర్ణం ముఖ లేపానికి ఉపయోగిస్తే మంచి ఫలితముంటుంది.

12. స్నానం శరీరంపైనున్న చెమటను మురికిని పోగొట్టి ఆకలిని పెంచుతుంది. శరీరాన్ని శీతలోదకంతో తడిపితే చర్మగతమైన వేడి వెలుపలకు పోకుండా నిరోధింపబడి, శరీరంలోనికి ప్రవేశించడం వలన స్నానం చేసిన వెంటనే ఆకలిపుడుతుంది. ?అయితే శాస్త్రోక్త విధానంగా అభ్యంగం, ఉద్వర్తనాదులను అనుసరించి చేయబడే స్నానానికి ఫలితం ఖచ్చితంగా కనబడుతుంది.

13. శరీరానికి ఉసిరికాయల చూర్ణాన్ని లేపం చేసుకుని స్నానం చేస్తే శరీరం ముడతలు పడటం, వెంట్రుకలు నెరవడం వంటి లక్షణాలు ఏర్పడవు. స్నానం చేసిన వెంటనే శరీరాన్ని పరిశుభ్రమైన వస్త్రంతో తుడుచుకున్నప్పుడు చర్మరోగాలు తగ్గి, శరీరానికి కాంతి ఏర్పడుతుంది.

14. స్నానానంతరం కుంకుమపువ్వు, చందనం, అగరు కలిపిన గంధం శీతాకాలంలో ఉపయోగించాలి. ఎండాకాలంలో పచ్చ కర్పూరం, కురువేరు కలిపిన చందన గంధాలతో లేపం చేయాలి. కుంకుమపువ్వును చందన, కస్తూరితో కలిపి వర్షా కాలంలో లేపనం చేయాలి.

15. వ˘్కలు, కస్తూరి, లవంగాలు, జాజికాయ మొదలైన సుగంధ ద్రవ్యాలతో తాంబూలాన్ని సేవించాలి. తాంబూలంలో మూడు లేత తమలపాకులు, ఒక వక్క, కాచుపొడి, సున్నాన్ని కలిపి సేవించాలి. కొంతమంది తమల పాకులను చాలా ఎక్కువ సంఖ్యలో వేసుకుంటుంటారు. అది ఆరోగ్యానికి మంచిది కాదు. తాంబూలం నమిలేటప్పుడు వచ్చే రసం రెండు సార్లు ఉమ్మిన తరువాత, మూడువసారి వచ్చిన రసాన్ని మాత్రమే మింగాలి.

16. భోజనం చేసిన తరువాత నూరడుగులునడవాలి. భోజనం చేసిన తరువాత కూర్చునే వానికి పొట్ట, పడుకొనువానికి బలం, అటుఇటు పచార్లు చేయువానికి ఆయుష్షు వృద్ధి చెందుతుంది. భోజనం చేసినవెంటనే పరుగెత్తువానిని మృత్యువు వెంబడిస్తుంది.

17. రాత్రిపూట పెరుగును సేవించరాదు. సేవించాల్సి వస్తే ఉప్పు లేక చక్కెర కలిపి సేవించవచ్చు.

18. ఎండాకాలం తప్ప మిగిలిన కాలాల్లో పగటిపూట నిద్రించరాదు. రాత్రిపూట